


# విజయభాను




హైదరాబాద్, శనివారం 03-11-2018 VIJAYABHANU DAILY HYDERABAD EDITION సంపుటి : 38 సంచిక : 47 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## పోలవరం ప్రాజెక్టుపై

# కేంద్రానికి నివేదిక

- పోలవరంపై సవరించిన అంచనాలు
- 61వేల పేజీల నివేదిక
- ప్రతీ అంశాన్నీ పరిశీలించాల్సి ఉంది
- పోలవరం ప్రాజెక్టు అధికారులు

దిల్లీ: పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర జలవనరుల శాఖ అధికారులతో రాష్ట్ర అధికారులు భేటీ అయ్యారు. పోలవరం ప్రాజెక్టుపై సవరించిన అంచనాలతో కూడిన నివేదికను గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వగా.. పరిశీలించిన కేంద్రం పలు సందేహాలు లేవనెత్తింది. ఆ సందేహాలను నివృత్తి చేస్తూ రూపొందించిన 61వేల పేజీల నివేదికను కేంద్రం కోరిన ఫార్మాట్‌లో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కేంద్ర జలవనరుల శాఖ అధికారులకు సమర్పించారు. ఈ భేటీలో ప్రధానంగా ప్రాజెక్టు అంచనాలు రూ.51వేల కోట్లకు పెరగడానికి కారణాలు, భూసేకరణ చట్టంలో పేర్కొన్న అంశాలు, సహాయ పునరావాస కార్యకలాపాలకు ఎందుకు అంచానాలు విపరీతంగా పెరిగాయనే అంశంతో పాటు ప్రాజెక్టు నిర్మాణంలో పురోగతిపై కీలకంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఇచ్చిన 61వేల పేజీల నివేదికలో ప్రతి అంశాన్ని

తరువాయి 2లో..



## ప్రశాంత జిల్లాయే

# ప్రథమ కర్తవ్యం

### రూరల్ ఎస్పీగా అట్టాడ బాబూజీ బాధ్యతల స్వీకరణ





విశాఖ రూరల్‌: ప్రశాంతతకు, ప్రకృతి పచ్చదనానికి నిలయమైన విశాఖ రూరల్ ప్రాంతం, ఏజెన్సీలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందికర సంఘటనలు జరగకుండా ప్రశాంత జిల్లాయే ప్రథమ కర్తవ్యంగా పని చేస్తానని విశాఖ రూరల్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అట్టాడ బాబూజీ తెలియజేశారు. శుక్రవారం నూతన ఎస్పీగా అట్టాడ బాబూజీకి నగరంలోని సూపరింటెండెంట్ కార్యాలయంలో ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ తననుంచి బాధ్యతలను అప్పగించారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన బాబూజీ మాట్లాడుతూ విశాఖ రూరల్ ప్రాంతంలో గతంలో తాను పని చేసిన

తరువాయి 2లో..



## సమస్యల పరిష్కారంతోనే

# సమీకరణాలు

- చంద్రబాబు కాంగ్రెస్‌తో కలవడమేంటి?
- జనసేన రైలు యాత్ర..
- పవన్ కల్యాణ్‌కు వినతుల వెల్లువ

అమరావతి : ప్రజల సమస్యల పరిష్కారం వల్లే సమీకరణాలు మారతాయి తప్పా, పార్టీలు కలిస్తే సమీకరణాలు ఎప్పుడూ మారవని పవన్ పేర్కొన్నారు.

రైలు ప్రయాణంలో నాదెండ్ల మనోహర్‌తో పవన్ టీడీపీ - కాంగ్రెస్ పార్టీల కలయిక ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఉనికి కోసమేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యల

తరువాయి 2లో..

## తిత్లీ బాధితులకు గృహకల్పనే

# టీడీపీ ధ్యేయం

- మోదీ ఏపీని మోసగించారు
- హౌసింగ్ కాలనీను ప్రారంభించిన మంత్రి కాలవ



అనకాపల్లి: మారేడుపూడిలో నూతనంగా నిర్వహించిన హౌసింగ్ కాలనీని మంత్రి కాలవ శ్రీనువాసులు శుక్రవారం ప్రారంభించారు. శీరంశెట్టివాని పాలెం మీదుగా అక్కిరెడ్డిపాలెం వెళ్లే రహదారికి ఈ సందర్భంగా శంకు స్ధాపన చేసారు. హూదుద్‌తుఫాన్‌లో నష్ట పోయిన భాదితులకు ఎన్‌టిఆర్ గృహ సముదాయాన్ని నిర్మించి 150 కుటుంబాలకు అందజేసారు. ఇందులో మారేడుపూడి, తాళ్లపాలెం గ్రామస్తుల కూడా లబ్ధిదారులుగా ఉన్నారు. వీరందరికీ తాళాలు అప్పగించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బుద్ద నాగజగధీశ్వరరావు, సురేంద్ర , పచ్చికూర రాము, ఎంపీటీసీ రాము, అక్కిరెడ్డి రాము, చీకటి రాంబాబు, మలసాల

తరువాయి 2లో..

## పారిశ్రామికంగా

# భారత్ ముందడుగు

- ఎమ్ఎస్ఎమ్ఇలకు 59 నిమిషాల్లో రూ.కోటి రుణం
- ఎమ్ఎస్ఎమ్ఇల్లో నూతనోత్తేజాన్ని తెచ్చి వెలుగులు నింపనున్న దీపావళి
- ప్రపంచంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో 77 స్థానంలో భారత్
- భారత ప్రధాని నరేంద్రమోదీ



విశాఖపట్నం: దేశంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కేవలం 59 నిమిషాల్లోనే రూ.కోటి వరకు రుణ సౌకర్యం పొందే ఎమ్ఎస్ఎమ్ఇ సపోర్టు అండ్ అవుట్ రీచ్ కార్యక్రమాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ప్రారంభించారు. కేంద్ర సైన్సు అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి హర్షవర్ధన్ నేతృత్వంలో ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని లైవ్ టెలీకాస్టు ద్వారా స్థానిక గురజాడ కళాక్షేత్రంలో ఎమ్ఎస్ఎమ్ఇల ప్రతినిధులు, బ్యాంకర్లు, పొదుపు సంఘాల మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున వీక్షించారు.

ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశాన్ని పారిశ్రామికంగా, ఆర్థికంగా మరింత అభివృద్ధిపరిచేందుకు అమలు చేస్తున్న పలు పథకాలు, కార్యక్రమాల మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ఈ పథకం కింద ఎమ్ఎస్ఎమ్ఇలకు అందిస్తున్న పలు రాయితీలను ప్రధాని వివరిస్తూ జిఎస్‌టి రిజిస్టర్డు ఎమ్ఎస్ఎమ్ఇలకు 2శాతం రాయితీతో కొత్త రుణాలు మంజూరు చేసే అవకాశాన్ని కల్పించామన్నారు. ప్రీ అండ్ పోస్టు షిప్‌మెంట్ క్రెడిట్‌ను 3నుండి 5 శాతానికి పెంచుతున్నట్లు తెలిపారు. ఎమ్ఎస్ఎమ్ఇ స్థాపనకు అవసరమైన పర్యావరణ, పారిశుధ్య అనుమతులను సింగిల్ ఎప్రూవల్ ద్వారా మంజూరు చేస్తున్నట్లు ప్రధాని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 130 పెద్ద, మెగా పరిశ్రమలతో పాటు పెద్ద మొత్తంలో ఎమ్ఎస్ఎంఇలు పనిచేస్తున్నాయన్నారు. కేంద్ర

తరువాయి 2లో..

## శ్రీను ఎవరి అభిమానో

# త్వరలోనే తెలుస్తుంది

### మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్



రాజమండ్రి: ఏపీ ప్రతిపక్ష నేత, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై హత్యాయత్నం జరిగితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆనందం ఎందుకని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ ప్రశ్నించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో ఉండవల్లి విలేకరులతో

తరువాయి 2లో..




# విశాఖ పశ్చిమలో దూసుకుపోతున్న "జనసేన"

- పార్టీలో భారీ చేరికలు
- చతికిలపడ్డ అధికార, ప్రతిపక్షపార్టీలు
- మాజీ,తాజా ఎమ్మెల్యేల గుండెల్లో రైళ్ళు




గాజువాక: విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో రానున్న ఎన్నికలలో తమ పార్టీ విజయం సాధించాలని ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ అటు అధికార పార్టీ తెదేపా, ఇటు ప్రతి పక్షపార్టీ వైకాపాలు పావులను కదుపూ గెలుపు అవకాశాలను పెంచు కుంటుంటే పెద్దగా కనిపించని జనసేనాపార్టీ ప్రజాకార్యక్రమాలతో ముందుకుపోతూ అనూహ్యంగా తమ బలాన్ని ఇతర పార్టీలకు

తరువాయి 2లో..



# విశాఖ పశ్చిమలో దూసుకుపోతున్న "జనసేన"

**మొదటి పేజీ తరువాయి :**

అందనిఎత్తుకు పెంచుకుంటూ, ప్రజల గుండెల్లోకి దూసుకుపోతుండడంతో మాజీ, తాజా ఎమ్మెల్యేల గుండెల్లో రైలు పరుగెడుతున్నాయి. ఇటీవల మల్కాపురం మరిడిమాంభ కళ్యాణ మండపంలో పశ్చిమనియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు డా.పి.వి.సురేష్ ఆద్వర్యంలో జనసేనపార్టీ నిర్వహించిన కార్య క్రమంలో పలు పార్టీలకు చెందిన స్థానికులు భారీ ఎత్తున పార్టీలో చేరడంతో ఇది నిజమనిపిస్తుంది. నాయకులు, కార్యకర్తలు అవనీతి ఆరోపణలతో అధికార పార్టీ ప్రజలకు దూరం అవుతుంటే, సమన్వయలోపం, నియోజకవర్గ సమన్వయ కర్త చెప్పుడు మాటలకు ప్రాధన్యత నివ్వడం అనే ఆరోపణలతో ప్రతిపక్షపార్టీ వైకాపా నీరుగారడంతో పారిశ్రామిక ప్రాంతంలో జనసేనాపార్టీ ప్రజలు చేరువవుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే పి.గణబాబు ప్రభుత్వ పథకాలను, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువకావడానికి గొంతెత్తి అరిచినా అవి ప్రజలకు చేరువకాకపోవడం, పార్టీశ్రేణులు వాటిని అమలు చేయడంలో పెద్దగా ఆశక్తి చూపడంలేదనేది ప్రజల వాదన. అంతేకాకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలలో పారదర్శకతలోపం, పసుపు చొక్కాల జెబులు నింపుకోవడానికి ప్రదాన్యత నివ్వడం అధికార పార్టీ వెనకంజుకు కారణమనేది కొంతమంది ప్రజల అభిప్రాయం. ఇదీలా ఉంటే ప్రతిపక్ష పార్టీ వైకాపాది కూడా దిక్కుతోచని పరిస్థితి. ఏ కార్యక్రమం చేసిన మల్కాపురం ప్రధాన రహదారికే పరిమితం, పార్టీ శ్రేణులు పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్ళే ఆసక్తి ఇసుమంతైన లేకపోవడం పార్టీ వెనకబడిపోవడానికి కారణమనేది కొంతమంది వైకాపా సానుభూతి పరుల అభిప్రాయం. పి.వి.సురేష్ స్థానికంగా ఉంటూ పేద బడుగు,బలహీనవర్గాల వారికే కాకుండా, యువతకు, పెద్దలకు, మహిళలకు, వృద్దులకు వితంతువులకు వికలాంగులకు అన్ని విధాలుగా ఆదుకుంటూ నేనున్నాననే భరోషాతో, పెద్దదిక్కుగా ఉంటూ వైకాపా పార్టీని బలోపేతం చేస్తున్న తరుణంలో వైకాపాలోని లుకలుకలు సురేష్‌ను బయటకు పంపించడంతో వైకాపా కు కొంత బలం తగ్గిందని రాజకీయవిశ్లేషకుల అభిప్రాయం. సురేష్ స్వంత ఖర్చులతో అనేక సంక్షేమ, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ , అన్ని వర్గాలను కలుపుకుంటూ పోతూ తన లక్ష్యాన్ని సాధించేవ్యక్తి, ప్రజాదరణమెండుగా ఉన్న వ్యక్తి అనే పేరు పారిశ్రామికప్రాంతంలో జోరుగా వినబడుతుంది. అయితే అటువంటి ప్రజాదరణ వున్న వ్యక్తిని వైకాపా వదులుకోవడం కూడా తప్పిదనమేనని సురేష్ అభిమానుల వాదన. అయితే జనసేన కండువా వేసుకున్న సురేష్ జీవీయంసీ 45, 46,47,48,49 వార్డులలోనే కాకుండా మొత్తం పశ్చిమ నియోజకవర్గంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ జనసేనాపార్టీని బలోపేతంచేయడంతో అధికార, ప్రతిపక్షపార్టీలకు ధీటుగా అన్నివిధాలుగా దూసుకుపోవడంతో జనసేనా శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు. ఒక దశలో జనసేనాకి కనీసం నాయకుడేగాక కార్యకర్తలు కూడా పెద్దగా లేని ఈ వార్డులలో పి.వి.సురేష్ రాకతో పార్టీ అనూహ్యంగా పుంజుకుందనేవాదన వినిపిస్తుంది. అయితే అది చివరకు మొత్తం పశ్చి నియోజవర్గంలోనే నువ్వేంత అనే స్థాయిలో మిగిలిన పార్టీలకు జనసేనపార్టీ సవాల్ విసిరేస్థాయికి చేరుకుందనేది కొంతమంది ప్రజలఅభిప్రాయం. నిస్వార్ధసేవకుడు, ప్రజాసేవను రాజకీయానికి కాదని, రాజకీయంకోసమే ప్రజాసేవనే నినాదంతో ముందుకు పోతున్న జనసేనపార్టీ నాయకులు సురేష్ తన రాజకీయ భవిష్యత్‌ను పశ్చిమ నియోజకవర్గ ప్రజలు ఏ విధంగా ఆదరిస్తారో రానున్న ఎన్నికలల వరకు వేచి చూడల్సిందే.

## స్వైన్‌ఫ్లూపై అప్రమత్తంగా ఉండాలి



స్వైన్‌ఫ్లూ పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నర్సీపట్నం : స్వైన్‌ఫ్లూపై అప్రమత్తంగా ఉండాలని వేములపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సౌమ్య అన్నారు. శుక్రవారం స్వైన్‌ఫ్లూపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జ్వరం, దగ్గు, జలుబు వంటి లక్ష ణాలు ఉంటే స్వైన్‌ఫ్లూ అయ్యే అవకాశం ఉంద న్నారు. ఈ లక్షణాలు ఉంటే వెంటనే ఆసుపత్రికి రావాలన్నారు. చిన్న పిల్లలు, గర్బిణీలు, వృద్దుల్లో ఈ వ్యాధి ఎక్కు వగా వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు..

### కొత్తూరు పంచాయితీ పరిధిలో
## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



అనకాపల్లి : కొత్తూరు పంచాయతీ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం హామీ ఇచ్చారు. గురువారం రాత్రి ఆ గ్రామంలో జరిగిన మరిడిమాంబ అమ్మవారి జాతర మహెూత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానికుల కోరిక మేరకు కాసేపు ప్రసంగించారు. దానిలో భాగంగా మాట్లాడుతూ రాజకీయ వైషమ్యాల కారణంగా స్మశాన వాటిక తరలింపునకు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. అయితే ప్రజల ఇబ్బందులను ప్రస్తుత పాలకులు పట్టించుకోకపోవడం దారుణ మన్నారు. కాలనీ మధ్యలో ఈ వాటిక ఉండడంతో అక్కడి ప్రజలు సాంప్రదాయ పరంగా మానసికంగా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కొత్తూరు పంచాయతీ పరిధిలో ఉన్న ప్రతి సమస్య పరిష్కారానికి జనసేన పార్టీ పోరాటం చేస్తుందని ఆయన చెప్పారు. అలాగే యువత కూడా ఇలాంటి విషయాల్లో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమతో కలిసి నడిస్తేనే పరిష్కారం సులభతరం అవుతుందని సీతారాం అన్నారు. సమావేశానికి ముందుగా సీతారాం అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మారిశెట్టి శ్రీను? కాండ్రేగుల సునీల్, గల్లా వినోద్,దాడి బుజ్జి, దాడి పరదేశినాయుడు, పాము పైడిరాజు, వెల్లంకి గోవిందు,మోసూరి నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు రాహుల్ కలవటం శుభ పరిణామం

అనకాపల్లి : దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ చంద్రబాబునాయుడు కలవడం శుభ పరిణామమని కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ కార్యదర్శి కోరిబిల్లి పరి అన్నారు. ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. వచ్చే ఎన్నికల్లో ఇరు పార్టీల పొత్తు ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కలయిక ఇరు పార్టీలకు లబ్ధి చేకూరుస్తుందన్నారు.

దేశ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి దారి తీస్తుందన్నారు. దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ బాధ్యతలు చేపట్టడం కాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. ప్రత్యేక హెూదా, విభజన హామీలు నెరవేరతాయని, చెప్పారు. ప్రతి ఒక్క కార్యకర్త ఈ కలయికకు సంఘీభావం తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.



మొదటి పేజీ తరువాయి

## ప్రశాంత జిల్లాయే ప్రథమ కర్తవ్యం

అనుభవం ఉందని, విశాఖ జిల్లాకు రావడం తనకెంతో సంతోషంగా ఉందని అన్నారు. రూరల్ పరిధిలో ఉన్న సమస్యలను తెలుసుకుని దానికి తగిన విధంగా పరిష్కారం చూపుతానని ముఖ్యంగా శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తానని తెలియజేశారు. రూరల్ ప్రాంతంలోఉన్న ముఖ్యమైన నగరాలలో ట్రాఫిక్ సమస్యలపై అవగాహన చేసుకుని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని తెలియజేశారు. ముఖ్యంగా మహిళల భద్రత, కమ్యూనిటీ పోలీసింగ్, ఫ్రెండ్లీ పోలీసింగ్‌పై ప్రాధాన్యత చూపుతానని, అంతేకాకుండా విశాఖ ఏజెన్సీ ప్రాంతం టూరిస్టులకు పూర్తి భద్రత కల్పిస్తామని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని, లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా చూస్తామని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, ఎవరైనా నేరుగా తనను సంప్రదించవచ్చునని, ఫోన్ లేదా మెసేజ్ రూపంలో తెలియజేసిన వెంటనే పరిష్కరించడంలో ముందుంటానని తెలియజేశారు. త్వరలోనే జిల్లాల్లో ఉన్న అన్ని ప్రాంతాల పోలీసు స్టేషన్లు పర్యటించి ప్రజలకు పోలీసు వ్యవస్థ పట్ల నెలకొన్న అభద్రతా భావాన్ని తొలగిస్తానని పేర్కొన్నారు.

గంజాయి స్మగ్లర్లపై ఉక్కుపాదం

విశాఖ రూరల్ ప్రాంతానికి అత్యంత సమస్యాత్మకంగా మారిన గంజాయి స్మగ్లర్లపై ఉక్కు పాదం మోపుతామని, ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనులతో మమేకమై గంజాయి పంట పండిస్తున్న వారిపై ప్రత్యేక నిఘా ఉంచి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. అనంతరం పలువురు అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోలవరం ప్రాజెక్టుపై కేంద్రానికి నివేదిక

పరిశీలించాల్సి ఉంది గనక తమకు మరికొంత సమయం కావాలని కేంద్ర ప్రభుత్వ అధికారులు తెలిపారు. ఈ భేటీలో పోలవరం అథారిటీ సభ్య కార్యదర్శి గుప్తా కూడా పాల్గొన్నారు. పూర్తిస్థాయి నివేదికను అర్థం చేసుకోవాలంటే కొంత సమయం పట్టనున్నందున దీపావళి తర్వాత ఈ నెల 12న మరోసారి భేటీ కావాలని నిర్ణయించారు. ఆ రోజు జరగనున్న భేటీలో పూర్తిస్థాయి నిర్ణయాలు తీసుకొనే అవకాశం ఉంది.

వెలుగొండ ప్రాజెక్ట్‌ను పరిశీలించిన చంద్రబాబు

వెలుగొండ ప్రాజెక్ట్‌ను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేయడం నా చిరకాల స్వప్నం. ఫిబ్రవరి చివరి నాటికి మొదటి టన్నెల్ పనులు పూర్తిచేస్తాం. 6, 7 ప్యాకేజీ పనులు పూర్తి చేసి నీరందిస్తాం. నిర్మాణపనుల్లో జాప్యం చేస్తే ఆయా కంపెనీలను బ్లాక్ లిస్టులో పెడతాం. రామాయపట్నం పోర్టు నిర్మాణానికి త్వరలో టెండర్లు పిలుస్తాం. ప్రకాశం జిల్లాలో పేపర్ మిల్లు ఏర్పాటుపై త్వరలో అధికారిక ప్రకటన చేస్తాం. గత ప్రభుత్వాల తప్పిదాల వల్లే వాన్‌పిక్ ఆగిపోయింది అని చంద్రబాబు చెప్పారు.

## సమస్యల పరిష్కారంతోనే సమీకరణాలు

పరిష్కారం వల్లే సమీకరణాలు మారతాయి తప్పా, పార్టీలు కలిస్తే సమీకరణాలు ఎప్పుడూ మారవని పవన్ పేర్కొన్నారు. సామాన్యుడికి చేరువ కావాలని, వారి సమస్యలను, కష్టాలను క్షేత్ర స్థాయిలో తెలుసుకోవాలనే దృఢసంకల్పంతో విజయవాడ నుండి తుని వరకు రైలు ప్రయాణం చేస్తున్న జనసేనాని పవన్ తెలిపారు.

పవన్ కల్యాణ్ చేపట్టిన సేనానితో రైలు ప్రయాణం కొనసాగుతోంది. నేటి మధ్యాహ్నం 1.20 గంటలకు జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడలో జన్మభూమి రైలు ఎక్కిన పవన్ సాయంత్రం 5.20 గంటలకు తుని చేరుకున్నారు. నూజివీడు చేరుకున్నాక పవన్ మామిడి రైతులతో రెండుగంటల పాటు చర్చించారు.

మధ్యాహ్నం 2:15 గంటలకు పవన్ ఏలూరు చేరుకున్నారు. అక్కడ అసంఘటిత వర్తకులు, వ్యాపారులు, ప్రయాణికులతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తమ సమస్యలు వివరిస్తూ, వాటికి పరిష్కార మార్గం చూపించాలంటూ పవన్‌కు వినతిపత్రం సమర్పించారు.

ఆ తర్వాత జన్మభూమి ఎక్స్‌ప్రెస్ తాడేపల్లిగూడెం చేరుకుంది. చెరకు రైతులు పవన్‌ను కలుసుకుని వారి సమస్యలు చెప్పారు. 3:47 గంటలకు రాజమండ్రి చేరుకున్న పవన్.. అక్కడ వస్త్ర కార్మికులను పలకరించారు. శ్రీకాకుళం నుంచి వలస వచ్చిన వారితో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. సామర్లకోట జంక్షన్ రైల్వే స్టేషన్‌లో జనసేనాని పవన్ విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొన్నారు.

**కొడుకుపై తల్లి దాడి చేయిస్తుందా.. టీడీపీ నేతలవి దిగజారుడు వ్యాఖ్యలు**
**జనసేన అధినేత పవన్ కల్యాణ్**

ఎక్కడైనా కన్న కొడుకుపై తల్లి.. సొంత అన్నపై చెల్లి దాడి చేయిస్తుందా .. ప్రతిపక్ష నేతపై దాడి జరిగితే వెకిలిగా మాట్లాడటం మంచి పద్దతి కాదు..

ఏపీలో శాంతిభద్రతల సమస్య ఉందన్నారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్.

జగన్‌పై దాడి ఘటన మాత్రమే కాదు.. గతంలో తన పర్యటనల్లోనూ సెక్యూరిటీ సమస్యలు ఎదురయ్యాయన్నారు. శుక్రవారం సేనానితో రైలు ప్రయాణం మొదలు పెట్టిన పవన్.. జగన్‌పై దాడి, తాజా రాజకీయాలపై స్పందించారు. బాధ్యత గల ప్రతిపక్ష నేతపై దాడి జరిగితే టీడీపీ నేతలు వెకిలిగా మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు జనసేనాని. జగన్‌పై దాడి ఘటనలో టీడీపీ నేతలు చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు పవన్. నేతలు లక్ష్మణ రేఖ దాటి మరీ మాట్లాడారని వ్యాఖ్యానించారు. ఎక్కడైనా కన్న కొడుకుపై తల్లి.. సొంత అన్నపై చెల్లి దాడి చేయిస్తుందా అంటూ ప్రశ్నించారు. జగన్‌పై తల్లి విజయమ్మ, చెల్లి షర్మిల దాడి చేయించారేమోనంటూ టీడీపీ నేతలు మాట్లాడటం దుర్మార్గమన్నారు. టీడీపీ నేతలు కాస్త నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదన్నారు. దాడి కేసు విచారణలో రాజకీయ జోక్యం మంచిది కాదన్నారు జనసేనాని. ఈ కేసులో దర్యాప్తు లోతుగా జరగాలన్నారు. ఎవరన్నా దాడి చేయించారా.. మరేదైనా కుట్ర ఉందా అన్నది తేలాలన్నారు. టీడీపీ - కాంగ్రెస్ పార్టీల పొత్తు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఉనికి కోసమేనని వ్యాఖ్యానించారు పవన్. ప్రజల సమస్యల పరిష్కారం వల్లే సమీకరణాలు మారతాయి తప్పా, పార్టీలు కలిస్తే సమీకరణాలు ఎప్పుడూ మారవన్నారు. చంద్రబాబు అపార అనుభవం పార్టీలతో పొత్తులు పెట్టు కోవడానికి ఉపయోగపడుతుందని సెటైర్లు వేశారు. తన అన్నయ్య కాంగ్రెస్‌లో ఉన్నా.. ఎదురించి మరి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగానే 2014లో టీడీపీకి మద్దతిచ్చానని గుర్తు చేశారు. అయినా చంద్రబాబు మళ్లీ కాంగ్రెస్‌తో కలవడం ఏంటని ప్రశ్నించారు. పవన్ వెంట జనసేన నేతలు నాదెండ్ల మనోహర్, తోట చంద్రశేఖర్, మాదాసు గంగాధరం ఉన్నారు.

## శ్రీను ఎవరి అభిమానో త్వరలోనే తెలుస్తుంది

మాట్లాడుతూ.. జగన్‌పై హత్యాయత్నం జరిగిన తర్వాత బాబు ప్రెస్‌మీట్‌లో నవ్వుతూ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. నిందితుడికి నార్కో టెస్టు చేయిస్తే నిజాలు బయటకొస్తాయన్నారు. వైఎస్సార్ కుటుంబానికి డ్రామాలంటే ఇష్టం ఉండదని ఉండవల్లి పేర్కొన్నారు. రాష్ట్ర డీజీపీ బాధ్యత లేకుండా మాట్లాడారంటూ మండిపడ్డారు. అసలు జగనే కావాలనే చేయించుకున్నారంటూ టీడీపీ నేతలు ప్రస్తావించడాన్ని ఆయన తప్పుబట్టారు. కావాలనే హత్యాయత్నం చేయించుకోవాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. ఆ అభిమాని ఏ పార్టీకి చెందినవాడో త్వరలోనే తెలుస్తుందన్నారు.

అధిక సొమ్ము ఇచ్చి పనిచేయిస్తున్నప్పుడు నాణ్యత విషయంలో ఎందుకు రాజీ పడుతున్నారని ఉండవల్లి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాజధానిలో చేపట్టిన నిర్మాణాలన్నీ తాత్కాలికమేనని, శాశ్వత కట్టడం ఒక్కటి కూడా లేదని తెలిపారు. ఆఖరికి హైకోర్టు కూడా తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ కూడా ఈ తాత్కాలిక భవనాలు నిర్మించేటపుడు టీడీపీని అడగలేదని చెప్పారు. ఇవన్నీ కూడా టీడీపీ, బీజేపీలు నాలుగు సంవత్సరాలు కలిసి ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలేనని చెప్పారు. రాజకీయం కూడా ఓ వృత్తిలా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## తిత్లీ బాధితుల్లకు గృహకల్పనే టీడీపీ ధ్యేయం

రమణారావు, ధనమ్మ, కాయల మురళీ, పంచదార్ల లక్ష్మి, డాక్టర్ సత్యవతి, సావిత్రి, సన్యాశిరావు, పాపారావు పాల్గొన్నారు.

**మోదీ ఏపీని మోసగించారు.**

ప్రధాని నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్‌ను మోసగించారని గృహ నిర్మాణ శాఖా మంత్రి కాలవ శ్రీనువాసులు అన్నారు. మండలంలోని మారేడు పూడి గ్రామంలో జరిగిన గృహ సముదాయం ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి పట్టణంలోని ఒక ప్రైవేటు హెూటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నాలుగున్నర ఏళ్లలో ప్రధాని మోదీ ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా తీరని అన్యాయం చేసారని ఆవేదన వ్యక్తం చేసారు. వైసిపి అధినేత జగన్ కేసులను మాఫీ చేసేందుకు ఎక్కువ శ్రద్ద తీసుకుంటున్నారని చెప్పారు. ఆచరణ కాని హామీలను ఇస్తూ ప్రజలను మోసగించేందుకు ఇంకో పక్క జగన్ ప్రలోబ పెడుతున్నారన్నారు. దేశంలో అత్యధికంగా పేదల కోసం ఇల్లు నిర్మించిన ఘనత టిడిపి దేనన్నారు. చంద్రబాబు ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ప్రజలు గుర్తించాలని బిజెపి వైసిపి మాటలు నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మళ్ల సురేంద్ర పాల్గొన్నారు.

## పారిశ్రామికంగా భారత్ ముందడుగు

పట్టణ గృహ నిర్మాణ శాఖ అదనపు సెక్రటరీ శివదాస్ మీనా, ఎస్‌బిఐ జనరల్ మనేజర్ రఘురామ్‌శెట్టి, శ్యామ్‌గోష్, శాసనమండలి సభ్యులు పివిఎన్.మాధవ్, విష్ణుకుమార్‌రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయానికి శంకుస్థాపన



అనకాపల్లి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి శుక్రవారం రింగురోడ్డులో ఒక ప్రైవేటు స్థలంలో శంకు స్థాపన జరిగింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడివాడ అమరనాధ్ శంకుస్థాపన చేసారు. ముందుగా కొత్తూరులో గుడివాడ నూతన గృహ ప్రవేశం చేసారు.అనంతరం భూమి పూజ చేసారు. త్వరలోనే కార్యాలయం ఏర్పాటు చేయడం జరుగుతుందని అందరికీ అందు బాటులో ఉండే విదంగా కార్యాచరణ చేస్తామని అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్మూర్తి , మందపాటి జానకిరామరాజు, కొణతాల మురళీ కృష్ణ, జాజుల రమేష్, గొర్లి సూరిబాబు, గైపూరి రాజు,శ్రీధర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

### బూదరాళ్లలో గ్రామదర్శిని కార్యక్రమం

కొయ్యూరు : మండల కేంద్రానికి సుదూరంలో అభివృద్ధికి బూదరాళ్ల పంచాయతీ గ్రామాల్లో వీధిదీపాలు వెలిగించాలని, గ్రామాల్లో తాగు నీటి సౌకర్యం కల్పించాలని గిరిజనులు జరిగిన బూదరాళ్లలో నిర్వహించిన గ్రామదర్శినిలో అధికారులను కోరారు.



సిటీ పోలీస్ కమిషనర్ మహేష్‌చంద్ర లడ్డా వారి సూచనల మేరకు విశాఖపట్నం సిటీ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ కె.మహేంద్రపాత్రుడు, వైస్ ప్రిన్సిపల్ బి.మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో స్టూడెంట్ పోలీస్ క్యాడెట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. బాధ్యత గల పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యముగా విద్యార్థు లకు అవగాహన కల్పిస్తున్న 1టౌన్ సిఐ ఉమాకాంత్, ఎం.ఆర్.పేట సిఐ ఎం.వెంకట నారాయణ, నర్సింగరావు, డి.కొండలరావు, వి.శ్రీనివాస్‌తో విశాఖ పట్నం సిటీ పరిధిలో కార్యక్రమాన్ని నిర్వహించారు.


**విజిలెన్స్ అవగాహన వారోత్సవం**
**29 అక్టోబర్ నుండి 3 నవంబర్ 2018**

**అవినీతి నిర్మూలించండి – ఒక కొత్త భారతదేశం నిర్మించండి**

▶ వినియోగదారులకు విజ్ఞప్తి ◀

- న్యాయసమ్మతమైన ఛార్జీలు పైబడి మరియు మించి దయచేసి ఏమి చెల్లించవద్దు.
- మీరు చేసిన చెల్లింపునకు రశీదు/టికెట్ దయచేసి అడగండి.
- రైల్వే ఉద్యోగి ఎవరైన మిమ్మని లంచం కోరిన లేదా అవినీతి కర చర్యకు పాల్పడిన, దయచేసి మీ ఫిర్యాదును **సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (SDGM), ఈస్ట్ కోస్ట్ రైల్వే, చంద్రశేఖర్‌పూర్, భువనేశ్వర్-751017, టెలిఫోన్ నెం. 0674-2300230, ఫ్యాక్స్ నెం. 0674-2301328 మరియు** ఇ-మెయిల్ ఐ.డి. sdgm@ecor.railnet.gov.in / వెబ్సైట్: http://www.eastcoastrail.indianrailways.gov.inకు పంపగలరు.
- దయచేసి ఫిర్యాదుపైన సంతకం చేసి మరియు సరియైన చిరునామా ఇవ్వండి. అట్టి అన్ని ఫిర్యాదులు పరిశీలించి మరియు తగిన చర్య తీసుకోబడుతుంది. ఒకవేళ మీరు మీ పేరును గోప్యంగా ఉంచాలనుకుంటే, ఆ విషయమును మీ ఫిర్యాదులో తెలియచేస్తూ మరియు మీ ఫిర్యాదును క్లోజ్డ్ / సెక్యూర్డ్ కవరులో **సెక్రటరి, సెంట్రల్ విజిలెన్స్ కమీషన్, సతర్కత భవన్, బ్లాక్-ఎ, జిపిఒ కాంప్లెక్స్, INA, న్యూ ఢిల్లీ-110023 చిరునామాకు కవరుపై భాగమున "Complaint under the Public Interest Disclosure"** అని వ్రాసిపంపాలి.
- రైలులో ప్రయాణం చేస్తున్నప్పుడు ఈస్ట్ కోస్ట్ రైల్వే యొక్క రైల్వే సిబ్బంది నుండి ఏవైన వేధింపులను ఎదుర్కొంటే, దయచేసి ఫోన్ చేయండి. **విజిలెన్స్ హెల్ప్ లైన్ నెం. 8455885031**

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**
www.eastcoastrail.indianrailways.gov.in
PR-370(A)/J/18-19
విజిలెన్స్ హెల్ప్ లైన్ నెం. 8455885031

# ఆక్వా కల్చర్ జోన్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం: నక్కపల్లి మండలం బంగారం పేటలో రూ.67.98 కోట్లతో అభివృద్ధి చేస్తున్న ఆక్వా కల్చర్ జోన్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో మత్స్య శాఖ, విద్యుత్, పంచాయతీ రాజ్, గ్రౌండ్ వాటర్, కాలుష్య నియంత్రణ మండలి తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశమై ఆక్వా కల్చర్ జోన్ అభివృది పనులు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదగా శంకుస్థాపన చేసిన ఈ ఆక్వాకల్చర్ జోన్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆక్వా రైతులు నాణ్యమైన రొయ్య పిల్లలను ఉత్పత్తి చేసేందుకు అవసరమైన తల్లి రొయ్యలను ఉత్పత్తి చేసే ఈ కేంద్రం అభివృద్ధి పనులను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో నిర్వహించాల న్నారు. ఈ జోన్కు విద్యుత్ సరఫరాను చేసేందుకు అవసర మైన విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికా రులను ఆదేశించారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన టెండరు ఖరారు ప్రక్రియను పూర్తి చేసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ను ఆదేశించారు. ఈ జోన్ కు అవసరమైన నీటి సరఫరా అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని భూగర్భ జల వనరుల శాఖ అధికారిని ఆదేశించారు. ఈ జోన్ లో ఎటువంటి కాలుష్య సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు కోవాలని, అందుకు అవసరమైన సూచనలు సలహాలు చేయాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారిని ఆదేశించారు. మత్స్యశాఖ అడిషనల్ డైరెక్టర్ పీ. కోటేశ్వరరావు, నర్సీపట్నం ఆర్డీవో విశ్వేశ్వరరావు, ట్రాన్స్కో ఏ.డీ. శ్రీనివాస రావు, పీ.ఆర్. ఇంజనీర్ సురేష్, నక్కపల్లి తాసిల్దారు జయప్రకాష్, మత్స్యశాఖ ఎడి లు పి లక్ష్మణరావు, సుమలత తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రాజకీయ, ఆర్థిక వేత్త చంద్రబాబు

## తిత్లీ బాధితుల సహాయార్థం ఆర్థిక వితరణ .. ఎన్ఆర్ఐల స్వచ్ఛంద విరాళం



అమరావతిః రాజకీయాలకు ఆర్థిక విధానాలను మేళవించి పరిపాలనా నిర్ణయాలు తీసుకోవడం మూలంగానే అభివృద్ధికి ఆస్కారమేర్పడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో విజయవాడకు చెందిన గూడపాటి నాగేశ్వరరావు, రామమోహనరావు సోదరులు, ఇతర కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలుసుకున్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి, తిత్లీ తుపాను బాధితులకు, అన్న క్యాంటీన్ల నిర్వహణకు గూడపాటి కుటుంబ సభ్యులు ఉదారంగా విరాళాలిచ్చారు. తిత్లీ తుపాను బాధితులను ఆదుకునేందుకు దాతృత్వం చూపుతూ గూడపాటి కుటుంబ సభ్యులు, ప్రవాసాంధ్రుల తరపునా ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా విరాళాలను అందించారు. ఈ సందర్భంగా రాజకీయ, ఆర్థిక వేత్త రెండు కోణాలున్న అరుదైన వ్యక్తీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని ఫ్లోరిడాలో స్థిరపడ్డ ప్రవాసాంధ్రుడు, ఫ్లోరిడా తెలుగు అసోషియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ గూడపాటి రామ్మోహన రావు ఇచ్చిన కితాబుకు ముఖ్యమంత్రి స్పందించారు. గతంలో సాంకేతిక విద్యనూ ముఖ్యంగా ఇంజనీరింగ్ కాలేజీల స్థాపనతో వేలాది మంది ఆంధ్ర విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని అమెరికాలో స్థిరపడ్డారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. విద్యకు, పరిపాలనకు సాంకేతికతను జోడించడంతో మెరుగైన ఫలితాలు వస్తున్నాయన్నారు. ఫలితంగానే అమెరికాలో లక్షల్లో వేతనాలు తీసుకుంటూ తమ కుటుంబాలకు ఆసరాగా నిలిచారని ఈ సందర్భంగా రామ్మోహన రావు మాట్లాడుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అంతేకాకుండా జన్మభూమి రుణం తీర్చుకోవడం, సాటి శ్రీకాకుళం జిల్లా తెలుగు ప్రజలకు ఎదురైనా నష్టాన్ని పూడ్చడంలో భాగంగా ఫ్లోరిడాలో స్థిరపడ్డ ప్రవాసాంధ్రులు సమకూర్చిన విరాళాలను రామ్మోహన రావు ముఖ్యమంత్రికి అందజేశారు.

దేశంలోనే కాదు ప్రపంచంలోనే అరుదైన రాజకీయవేత్త అని ముఖ్యమంత్రి చంద్రబాబును రామ్మోహన రావు ప్రశంసించారు. ఎక్కడైనా రాజకీయ వేత్త , ఆర్థికవేత్త వేర్వేరుగా ఉంటారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్క రాజకీయవేత్త మాత్రమే కాకుండా ఆర్థిక వేత్త కూడానని అభినందించారు. తిత్లీ తుపాను బాధితుల సహాయార్థం వ్యక్తిగతంగా 3400 డాలర్ల (2.5 లక్షలు) విరాళాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకు డా. గూడపాటి రామ్మోహన రావు, లక్ష్మీభారతి దంపతులు అందజేశారు. సీఎం చంద్రబాబుకు స్వయంగా కలిసి 3500 డాలర్ల చెక్కును డా. గూడపాటి రామ్మోహన రావు అందజేశారు. తిత్లీ తుపాను బాధితుల సహాయార్థం ఫ్లోరిడా తెలుగు అసోషియేషన్ సభ్యుల నుంచి సేకరించిన 1500 డాలర్లు (సుమారు లక్షా తొమ్మిది వేలు) విరాళాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యదక్షత, అంకితభావంతో తిత్లీ తుపాను బాధితులను ఆదుకుంటున్న తీరును స్ఫూర్తిగా తీసుకుని, తమ కుటుంబం, ఫ్లోరిడా తెలుగు అసోషియేషన్ సభ్యులు స్వచ్ఛందంగా విరాళాలిచ్చారని రామ్మోహన రావు తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయనిధికి భార్య భారతీదేవి, కుమారుడు రామకోటయ్యల జ్ఞాపకార్థం రూ.5 లక్షల విరాళాన్ని గూడవల్లి నాగేశ్వరరావు ఇచ్చారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి మాజీ శాసనసభ్యులు, అత్తామామలు చెన్నుపాటి ఇంద్రావతి, రామకోటయ్యల జ్ఞాపకార్థం రూ. 3 లక్షల విరాళాన్ని గూడపాటి నాగేశ్వరరావు అందజేశారు. అన్న క్యాంటీన్ల నిర్వహణ నిమిత్తం అత్తామామలు చెన్నుపాటి ఇంద్రావతి, రామకోటయ్యల జ్ఞాపకార్థం రూ. 2 లక్షల విరాళాన్ని గూడపాటి నాగేశ్వరరావు అందజేశారు. తిత్లీ తుపాను బాధితుల సహాయార్థం రూ. 2.5 లక్షల వ్యక్తిగతంగా విరాళాన్ని తాత, తండ్రులు గూడపాటి శేషయ్య, సుబ్రహ్మణ్యంల జ్ఞాపకార్థం ముఖ్యమంత్రి చంద్రబాబుకు డా. గూడపాటి నాగేశ్వరరావు, డా. రామమోహన రావు సోదరులు అందజేశారు.

# నేడు ఏయూకు డిఆర్డిఓ చైర్మన్



ఆంధ్రవిశ్వవిద్యాలయానికి నేడు డిఆర్డిఓ చైర్మన్ డాక్టర్ జి.సతీష్ రెడ్డి రానున్నారు. డిల్లీ పర్యటనలో భాగంగా ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు గురువారం డాక్టర్ జి. సతీష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. వర్సిటీకి రావాలని వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు డిఆర్డీఓ చైర్మన్ సతీష్ రెడ్డిని ఆహ్వానించారు. వర్సిటీ వీసీ ఆహ్వానం మేరకు సతీష్ రెడ్డి శనివారం వర్సిటీకి రానున్నారు. మధ్యాహ్నం వర్సిటీ ఆచార్యులను ఉద్దేశించి సెనేట్ మందిరంలో ఆయన ప్రసంగిస్తారు. డిఆర్డిఓ చైర్మన్గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత సతీష్ రెడ్డి తొలిసారిగా ఆంధ్రవిశ్వవిద్యాలయానికి రానున్నారు.

## డయల్ యువర్ యూనివర్సిటీ నిర్వహణ

ఆంధ్రవిశ్వవిద్యాలయంట ఏయూలో శుక్రవారం ఉదయం డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించారు.

ఫోద్ ద్వారా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్ సమాధానమిచ్చారు. బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీ, దూరవిద్య కేంద్రంలో రెండో పీజీ చేయడానికి ఫీజులు అధికంగా ఉన్నాయని, బికాం సర్టిఫికేట్లు, బిఎస్సీ పరీక్షలు, ఏపి ఆర్సెట్ తదితర అంశాలపై పలువురు సందేహాలు వ్యక్తం చేశారు. వీటిపై వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి రిజిస్ట్రార్ వారికి సమాధానం ఇచ్చారు.

# ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు




భీమునిపట్నం : భీమిలిలో ముస్లిం సోదరులు మానవ సేవయే మాదవ సేవ అనే లక్ష్యంతో భీమునిపట్నం ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ శుక్రవారం ఏర్పాటు చేశారు. దీనికి అధ్యక్షులుగా అస్లాం ఖాన్,కార్యదర్శిగా ఎస్.కె.ఆసీఫ్, వైస్. ప్రెసిడెంట్ గా ఎస్.కె బషీర్ , జాయింట్ సెక్రటరీ గా షేక్ నయీమ్, ట్రెజరర్ గా సయ్యద్. జమాలుద్దీన్ లు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులు గా షేక్. గౌస్, రహీం భాయ్, షేక్.మధీన్, ఎస్.కె.సుభానీ, అయూబ్ ఖాన్, ఎం.డి సీరజ్,అబ్దుల్ గనీ,ఎం.డి ఖలీల్,ఎం.డి అహ్మద్ లు ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతపరమైన బేదాభి ప్రాయాలు లేకుండా పేదలకు సమాజానికి సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో భీమునిపట్నం ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసామని వారు అన్నారు.

## ఎన్.సి.సి.ఆర్ తో సంయుక్త అధ్యయనానికి గీతం ఆసక్తి



సాగర్నగర్ః కేంద్ర ప్రభుత్వ భూ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విశాఖలో ఏర్పాటు కానున్న నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చి (ఎన్సిసిఆర్) తో కలిసి సంయుక్త అధ్యయనాలకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆసక్తితో ఉందని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు తెలియజేశారు. శుక్రవారం స్థానిక డాల్ఫిన్ నోస్ వద్ద ఎన్సిసిఆర్ శంఖుస్థాపనకు హజరయిన భూమంత్రిత్వశాఖ కార్యదర్శి డాక్టర్ మాధవన్ నాయర్ రాజీవన్, నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చి డైరెక్టర్ డాక్టర్ ఎమ్.వి.రమణమూర్తి, వాతావరణ శాఖ డైరక్టర్ జనరల్ డాక్టర్ కె.జె.రమేష్లను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు,యుజిసి వ్యవహారాల విభాగం డైరక్టర్ సి.హెచ్.రామకృష్ణ కలిసి విశ్వవిద్యాలయంలో జరుగుతున్న తీరప్రాంత పరిశోధనలను వివరించారు. అనంతరం కేంద్ర మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం తరుపున సన్మానించారు.కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద తదితరులు పాల్గొన్నారు.

## భీమిలిలో గ్రామదర్శిని

భీమునిపట్నంః భీమిలి డివిజన్ 26వ వార్డు వలందపేట ఎం.ఇ. స్కూల్లో జరిగిన గ్రామదర్శిని కార్యక్రమం భీమిలి జోనల్ కమీషనర్ పి.దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో భీమిలి తెలుగుదేశం పార్టీ డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గంలో రెండు వేల ఎనిమిది వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి రాష్ట్రంలోనే నియోజకవర్గానికి మంచి గుర్తింపు వచ్చిందని. అదేవిధంగా నియోజకవర్గశీ లో ప్రతీ గ్రామానికి సామాజిక భవనాలు, సామాజిక మరుగుదొడ్లు, జజ రోడ్లు, కాలువలతో పాటు ఎన్నో అభివృద్ధి పనులు మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు చేసారని. హౌసింగ్ సంబంధించి ఈ వార్డులో సుమారు 50 వరకు మంజూరయ్యాయని, అందులో సగానికిపైగా గృహప్రవేశం లు జరిగాయని గంటా నూకరాజు చెప్పారు. ఒక్కొక్క ఇంటికి 2లక్షల 50వేల రూపాయలు సబ్సిడిగా ప్రభుత్వం ఇస్తుందని, అందుకే ప్రతీ పేదవాడు సొంతంగా ఇల్లు కట్టుకోగలుగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కార్యాలయం సిబ్బంది సుధాకర్, టి.పి.ఆర్.ఓ.శ్రీనివాస్, సి.ఓ. రమణ, వి.ఆర్.ఓ.రమణ, టి.డి.పి. నాయకులు గిడుతూరి శ్రీనివాసరావు, కోనాడ నారాయణరావు, పోతురాజు, కోనాడ కనకరాజు, గూడుపు.రాజు, కృష్ణారావు మాస్టర్, ఊళ్ళ దుర్గారావు, జన్మభూమి కమిటీ సభ్యులు, సంకల్ప మిత్ర అనిత తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విభజనతో 16 వేల కోట్లు లోటుబడ్జెట్

### సీఎం సమయస్ఫూర్తితో లోటు తీరుస్తున్నారు .. కోటి సభ్యత్వాలు చేయించేందుకు లోకేష్ కృషి

### వార్డు సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్తా .. సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తా

### రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు



విశాఖపట్నంః రాష్ట్ర విభజనతో బాగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ను తన సమయస్ఫూర్తితో సీఎం చంద్రబాబు నాయుడు ఆదుకుని కష్టాలనష్టాల నుంచి గట్టెక్కించారు. శుక్రవారం నాడు ఉదయం 37వ వార్డు పరిధిలో గల జగ్జీవన్ నగర్ గ్రామంలో 37 వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మరియు రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు అద్వర్యంలో నగరదర్శిని (నగర వికాసం ) కార్యక్రమం జరిగినది . ఈ కార్యక్రమంలో ముందుగా స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .అనంతరం గంకల అప్పారావు మాట్లాడుతూ అశాస్త్రియంగా హేతుబద్ధతలేకుండా జరిగిన రాష్ట్ర విభజనతో 16 వేల కోట్ల లోటు బడ్జెట్తో, 22 మిలియన్ల విద్యుత్తు కొరతతో నెత్తిన అప్పులు పెట్టి కాంగ్రెస్, బీజేపీ లు కలిసి విభజన చేసారు . ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలు , రాజధాని లేవు, జలయజ్ఞం ధనయజ్ఞమై సాగు నీరు లేక దెబ్బతిన్న రైతాంగం కరెంటు కోతలతో మూతపడ్డ పరిశ్రమలు, అంధకారమైన గ్రామాలూ ,కొత్తరాష్ట్రంలో జీతాలు ఇవ్వగలరా !సంక్షేమ పథకాలకు నిధులు యెలా ! ప్రాజెక్టులు పూర్తయిదెలా! అని ప్రజలు భయపడ్డారు .

కానీ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన అనుభవంతో , సమయస్ఫూర్తితో మేధాశక్తితో ,అనేక కష్టాలను అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టారు .మన రాష్ట్రములో కోటి సభ్యత్వాలు చేయించడానికి కృషిచేస్తున్నారు మన మంత్రి నారా లోకేష్ మన వార్డు నుండి పదివేల సభ్యత్వాలు చేసి ఆయనకు మద్దతుగా నిలవాలని వార్డు ప్రజలకు తెలియజేసారు . అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం వారు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరంగా తెలియజేసే కరపత్రాలను అందచేశారు ,అలాగే గ్రామ ప్రజలకు గల సమస్యలు అడిగి తెలుసుకున్నారు .గ్రామంలో కొన్ని సమస్యలు ఆయనదృష్టికి తీసుకొనిరాగా అయన సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొనివెళ్ళి పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు .

ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆవాల నారాయణస్వామి ,బూత్ కన్వీనర్ గుమ్మడి కుమారస్వామి ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ,గ్రామప్రజలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు .

## టి.డి.పి. సభ్యత్వ నమోదు ప్రారంభం

భీమునిపట్నంః స్థానిక గంటా క్యాంపు కార్యాలయంలో శుక్రవారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని భీమిలి నియోజకవర్గ ఇన్ చార్జ్ చిక్కాల విజయ్ బాబు ప్రారంభించారు.

# నిరుద్యోగుల నిరసన గళం



విశాఖపట్నం: రాష్ట్ర ఆర్థికశాఖ ఆమోదించిన 18వేల ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్యను లక్షకు పెంచుతూ తక్షణమే నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రవిశ్వవిద్యాలయంలో శనివారం వీఎస్ కృష్ణ లైబ్రరీ నుంచి జివియంసి గాంధీ విగ్రహం వరకు నిరుద్యోగ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుద్యోగ యువత ఫెక్సీలు ప్రదర్శిస్తూ నిరసన నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏయూ నిరుద్యోగ యువత నాయకులు చొక్కాపు ఆనందరావు, శెల్లి వైకుంఠరావు మాట్లాడుతూ కమలనాథన్ కమిటీ నివేదిక ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో లక్షా నలభైవేల పోస్టులు ఖాళీలు ఉన్నాయన్నారు. కానీ ప్రభుత్వం కేవలం 20వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేయడం సిగ్గుచేటన్నారు. పోలీసు శాఖలో ఉద్యోగం చేయడం కొంతమంది నిరుద్యోగుల ఆశయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చాలని కోరుతున్నామన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించని నేపథ్యంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని సచివాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ ర్యాలీలో నిరుద్యోగ సంఘ నాయకులు అప్పారావు, బి.తరుణ్, శ్రీధర్, పోలినాయుడు, కూర్మినాయుడు, సాగర్, దేవి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న పెళ్ళి కానుక పంపిణీ



భీమునిపట్నం : భీమిలి జోన్ 23వ వార్డు గొల్లలపాలెంలో నూతన వధూవరులు గొలగాని అనూష,,వియ్యపు చంద్రరావు లకు చంద్రన్న పెళ్ళి కానుక ముప్పయి ఐదు వేల బాండ్ ను భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా నూకరాజు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి అమ్మాయి పెళ్ళి భారం కాకూడదనే దృక్పథంతో ఈ పథకం పెట్టారని, ఎన్నికల మేనిపేస్టులో లేనివి కూడా అవసరానుగుణంగా సంక్షేమ పథకాలు పెడుతున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాసరపు నాగరాజు, పెంటపిల్లి యోగీశ్వర్రావు, మారోజు సంజీవ్ కుమార్, కోండ్రు శేఖర్, గూడపు రాజు,మురళి, వియ్యపు పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### స్వార్థప్రయోజనాలతోనే పొత్తు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ టీడీపీతో పొత్తు పెట్టుకోవడమైనా, చంద్రబాబు పనిగట్టుకొని ఢిల్లీ వెళ్ళి రాహుల్‌గాంధీని కలుసుకోవడమైనా రాజకీయాల పతనానికి పరాకాష్ట. వీరు పొత్తు పెట్టుకోవడానికి కారణం ఏ విలువలు కాదు, ప్రజల ప్రయోజనాలు కాదు. స్వార్థ ప్రయోజనాలే వారిని పొత్తువైపుగా నడిపించాయనేది స్పష్టం. వీరిద్దరూ తెలంగా ణ వ్యతికులే. వీరిది నూటికి నూరు పాళ్ళూ తెలంగాణ వ్యతిరేక కూటమి. పండ్ల గంప వంటి తెలంగాణలో అధికారం చేపట్టి కొల్లగొట్టడమే తప్ప మరే లక్ష్యం వీరి కలయికలో కనిపించడం లేదు. రాహుల్‌గాంధీ ఏనాడూ తెలంగాణ ఉద్యమానికి బాసట ఇచ్చింది లేదు. గత నాలుగేండ్ల లో పార్లమెంట్‌లో తెలంగాణ ప్రయోజనాల కోసం ఒక్క ముక్క మాట్లాడలేదు. కేంద్రంలో అధికారం చేపడితే ఏపీకి ఏమి చేయదలుచుకున్నాడో హామీలు ఇచ్చాడు తప్ప తెలంగాణ గురించి మాట్లాడటానికి ఆయనకు నోరు పెగలలేదు. ఇక టీడీపీ పెబ్బె చంద్రబాబు ఏనాడూ తెలంగాణ క్షేమం కోరిన నాయకుడు కాదు. తెలంగాణ ఏర్పడకుండా అనేక కుయుక్తులు పన్నాడు. అనేక సార్లు మాటమార్చి మోసం చేసిన ఘన చరిత్ర ఆయనది. గత నాలుగేండ్లలో ఏపీని అభివృద్ధి చేయడం కన్నా, తెలంగాణ అభివృద్ధి చేయకుండా అడ్డుపుల్లలు వేయడంపైనే ఎక్కువ శ్రద్ధ చూపి న ఘనాపాటి. ఈ విషయం ప్రధాని మోదీ స్వయంగా పార్లమెంట్‌లోనే చెప్పారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఈ ఇద్దరు బుద్ధిజీవులు కలుసుకోవడం ఎవరిని ఉద్ధరించడాని కి? ఎవరిని మోసం చేయడానికి? చంద్రబాబుతో పొత్తు పెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్‌గాంధీ అవగాహనా రాహిత్యానికి నిదర్శనం. తెలంగాణ కాంగ్రెస్ నాయకులైనా రాహుల్‌కు నాలుగు హితవచనా లు చెబుతారా అంటే ఆ పరిస్థితీ లేదు. ఉద్యమకాలంలో ఈ కాంగ్రెస్ నాయకులు అనుసరించిన వైఖరి వల్లనే కదా, ప్రజలు ఆ పార్టీని తిరస్కరించి ఉద్యమపార్టీ అయిన టీఆర్ఎస్‌కు పట్టం గట్టారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ నాలుగున్నరేండ్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతిపక్ష పాత్రనైనా నిజాయితీగా పోషిస్తే బాగుండేది. కొత్తగా ఏర్పడిన రాష్ట్రాన్ని విఫల ప్రయోగంగా మార్చడానికి టీడీపీ అధినేత చం ద్రబాబు కుయుక్తులు పన్నడాన్ని తీవ్రంగా ఖం డించాల్సింది. ఓటుకు నోటు దురాగతం బయటపడినప్పుడు బేషరతుగా తెలంగాణ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాల్సింది. మనలో మనకు విభేదాలు ఉండవచ్చు, కానీ పరాయిశక్తుల జోక్యాన్ని ఖండించడంలో అంతా ఒక్కటే అని ఎలుగెత్తి చాటాల్సింది. చంద్రబాబు- బీజేపీ కుమ్మక్కై ఏడు మండలాలను ఏపీలో కలిపినప్పు డు, తెలంగాణ తరఫున వకాల్తా పుచ్చుకోవలసింది. పార్లమెంట్‌లో పోరాడటానికి తమ అధిష్ఠానవర్గంపై ఒత్తిడి తేవాల్సింది. చంద్రబాబు తెలంగాణ రైతులకు కరంట్ దక్కకుండా చేసి గోస పోసుకుంటున్నప్పుడు, మన హక్కుల కోసం నిలబడవలిసింది. తెలంగాణలో కోటి ఎకరాలకు నీళ్లు పారించాలని, నిరంతరం కరంట్ సరఫరా చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరాటపడుతున్నప్పుడు, ఆయనకు భరోసా ఇవ్వవలసింది. తెలంగాణ ప్రాజెక్టులు అతివేగంగా పూర్తి చేయడానికి కేసీఆర్ తపన పడుతుంటే, అందుకు సహకరించాల్సింది. కానీ కాంగ్రెస్ పార్టీ ఇవేవీ చేయకుండా దొంగలకు సద్దులు మోసినట్టు ప్రాజెక్టులకు అడ్డుకోవడానికి కేసులు పెట్టించింది. మన ప్రభుత్వాన్ని పనిచేయనివ్వకుండా, అనేక ఆటంకాలు సృష్టించింది. మన కొత్త రాష్ట్రంలో చంద్రబాబు అజెండాను అనుసరించింది. ఈ దిగజారుడు రాజకీయాల కొనసాగింపే రాహుల్ గాంధీతో చంద్రబాబు సమావేశం. చంద్రబాబు ద్వంద్వ ప్రవృత్తిని అర్థం చేసుకోవడానికి ఎంతో వెనుకకు వెళ్ళి చూడవలసిన అవసరం లేదు. టీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుంటామని ఆయన ప్రతిపాదించి ఎంతోకాలం కాలే దు. ఇందుకు టీఆర్ఎస్ అంగీకరించకపోవడానికి కారణం టీడీపీకి నిలువెల్లా తెలంగాణ వ్యతిరేకత నిండి ఉండటం ఒక కారణమైతే, చంద్రబాబుకు విశ్వసనీయత లేకపోవడం మరో కారణం. మాట మీద చంద్ర బాబు నిలబడి ఉండడని కొన్ని దశాబ్దాలుగా రాజకీయాలు గమ నించిన వారికి ఎవరికైనా అర్థమవుతుంది. మన రెండు పార్టీలు కలిస్తే, ఢిల్లీని కట్టడి చేయవచ్చునని ప్రతిపాదించిన చంద్రబాబు ఇప్పుడేమి చేస్తున్నట్టు? నిజంగా ఢిల్లీ పెత్తనాన్ని కట్టడి చేయడమే చంద్రబాబు లక్ష్యమైతే, తెలంగాణలో టీఆర్ఎస్ పొత్తు పెట్టుకోక పోయినా సరే, తాను చెప్పిన సూత్రాన్ని అనుసరించాలె. ఢిల్లీని కట్టడి చేద్దామనే ప్రతిపాదన ఆయన నుంచి వచ్చిందే కనుక ఆయన దానికి కట్టుబడి ఉండాలె.



జిల్లా కలెక్టర్ కలిసి టిట్లీ తుఫాన్ బాధితుల సహాయార్థమై ఇచ్చాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాలలో ప్రభుత్వం జరుపుతున్న పంట నష్టం, దెబ్బతిన్న గృహాల వివరాలు పూర్తిగా జన్మభూమి కమిటీ ల ఆధ్వర్యం లో జరుగుతున్నాయని, నిజమైన బాధితులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, మళ్ళీ సమగ్ర సర్వే జరిపి బాధితులకు న్యాయం జరపాలని కోరడమైనది మరియు ఇటీవల కుమార్తె మరణించిన కారణంగా జీజ రజనీకాంత్ కలుసుకోవటం జరిగింది.
ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు . దువ్వాడ శ్రీనివాస్, నర్తు రామారావు,
పిరియా సాయిరాజ్ సతీమణి పిరియా విజయ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు కార్పెంటర్లు అందిపుచ్చుకోవాలి



రావులపాలెం : వడ్రంగి మేస్త్రిలు అందరూ ఐకమత్యంగా ఉండి ప్రభుత్వ పథకాలు సాధించుకోవాలని రాష్ట్ర కార్పెంటర్ల సంఘ వైస్ ప్రెసిడెంట్ వీరవల్లి చినబాబు అన్నారు. కొత్తపేట రోడ్‌లో గల వీరబ్రహ్మేంద్ర స్వామి గుడివద్ద శ్రీరామ వడ్రంగి కార్మిక సంక్షేమ సంఘ అధ్యక్షుడు కోసూరి వీరభద్రం అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వీరవల్లి చినబాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా వీరబ్రహ్మేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన మాట్లాడుతూ వడ్రంగి మేస్త్రి సోదరులందరూ ఐకమత్యంగా ఉండి ప్రభుత్వ పథకాలు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర సంఘం తరపున రాష్ట్ర స్థాయి సభ్యత్వ నమోదు పుస్తకాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ దవళ శ్రీను, పెదగాడి సాయిబాబు, కాకుమళ్ళ ఉదయ భాస్కర్, అనుపోజు నాగబాబు, చుండూరి యేసుబాబు, జుజ్జూరు నాగేశ్వరరావు, కాకుమళ్ళ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక, నైతిక విలువలు అందించింది స్వామి వివేకానంద

రావులపాలెం : నేటి సమాజంలో ప్రతి విద్యార్ధి విద్యతోపాటు ఆధ్యాత్మిక నైతిక విలువలు పెంపొందించుకోవాలని విద్యా కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యా కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాజమండ్రి శ్రీ రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి వినిశ్చిలానంద జీ మహారాజ్ హాజరయ్యారు. ముందుగా వివేకానందుని చిత్రపటానికి పూల మాలలు అలంకరించి వివేకానంద విజయ పధం బ్రోచరును విడుదల చేసారు. వారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఉన్న పాఠశాలలు జూనియర్, డిగ్రీ కాలేజీల్లో విద్యార్ధులకు విద్యతో పాటు ఆధ్యాత్మిక నైతిక విలువు తెలియజేయాలన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్ధులు సమాజ సేవలో తమ అత్యున్నత విలువలను చాటుకోవాలని, స్వయం శక్తితో ఎదగాలని విద్యార్ధులకు సూచించారు. వివేకానంద విజయ పధం బ్రోచరుపై విద్యార్ధులకు పరీక్షలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవరావు, దుళ్ళ వెంకటేశ్వర్లు, దొరబాబు విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ను పరామర్శించిన మోహన్‌బాబు



హైదరాబాద్: కోడికత్తి దాడి ఘటనలో గాయపడిన వైకాపా అధ్యక్షుడు జగన్‌ను ప్రముఖ సినీనటుడు మోహన్‌బాబు పరామర్శించారు. లోటస్‌పాండ్‌లో జగన్‌ను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ ఆరోగ్యం గురించి తెలుసుకున్నానని, ఆయన త్వరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలపై స్పందించాలని మీడియా ప్రతినిధులు కోరగా ఆయన సున్నితంగా తిరస్కరించారు. జగన్‌ను పరామర్శించడానికి వచ్చానని.. రాజకీయాల ప్రస్తావనకు ఇది సమయం కాదన్నారు. సమయం వచ్చినపుడు తప్పకుండా మాట్లాడతానని మోహన్‌బాబు వ్యాఖ్యానించారు.

## వాళ్లు రాళ్లు రువ్వితే కాల్చేయండి

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మెక్సికో సరిహద్దు నుంచి అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్న మధ్య అమెరికన్ వలదారులను ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. మెక్సికో సరిహద్దు వద్ద ఉండే సైనికులపై రాళ్లు రువ్వితే కాల్పులు జరుపుతామని పేర్కొన్నారు. వలసదారులు అక్రమంగా సరిహద్దు దాటే సమయంలో మీపై రాళ్లు రువ్వితే వారిని కాల్చేయండి అంటూ ట్రంప్ సైనికులకు సూచించారు. వైట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ ఇలా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

## కార్పెంటర్ కుటుంబానికి అండగా నిలిచి ఆదుకున్న ఎమ్మెల్యే వాసుపల్లి రూ.1.27 లక్షలు సాయం



విశాఖపట్నం: అనారోగ్యంతో మంచాన పడ్డ కార్పెంటర్ కుటుంబానికి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అండగా నిలిచి ఆదుకున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1.27,400 అందించి ఆ కుటుంబానికి కొండంత భరోసా అందించారు. ఈ కార్యక్రమంలో దాసన సత్యనారాయణ, సత్యవతి, బర్రి కోదండం, అయితా మాణిక్యం, దుర్గారెడ్డి, బుచ్చా రామిరెడ్డి, విల్లూరి చక్రవర్తి, బాపూ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవి అనుమతితోనే జనసేనలో చేరాను

### మాజీ ఎమ్మెల్యే పంతం గాంధీమోహన్

పెద్దాపురం: ప్రముఖ సినీనటుడు, మెగాస్టార్ చిరంజీవి అనుమతి తీసుకొని నేను జనసేన పార్టీలో చేరానని, చిరంజీవి, పవన్, నేను ఒక కుటుంబ సభ్యులమని మాజీ ఎమ్మెల్యే పంతం గాంధీ మోహన్ అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక రోడ్లు, భవనాల అతిథి గృహంలో జరిగిన విలేకర్ల సమావేశంలో గాంధీ మాట్లాడుతూ పవన్ కల్యాణ్ ఆం.ప్ర ప్రజల శ్రేయస్సు కొరకు, తన ఆదాయాన్ని వదులుకొని ప్రజాసేవకు కంకణం కట్టుకున్నందున ఆయన ఆశయాలు నచ్చి చిరంజీవి అనుమతి పొంది జనసేనలో చేరానని అన్నారు.

ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి, హోంమంత్రి చినరాజప్ప అనేక అభివృద్ధి పనులు చేస్తున్న నేపథ్యంలో మా పార్టీ తరపున అభిప్రాయం విజయభాను ప్రశ్నించగా ఇంతవరకు చేసిన అభివృద్ధి పనులన్నింటిని నేనే ప్రారంభించానని, కాని ఆ పనులు టీడీపీ వారు చేశారని అన్నారు. పెద్దాపురం జనసేన టిక్కెట్టు మీకు ఖరారైనదా అన్ని ప్రశ్నించగా, ప్రస్తుతం నేను పెద్దాపురం టిక్కెట్టు ఆశిస్తున్నానని తెలిపారు. టీడీపీ+ కాంగ్రెస్ కలయికపై విజయభాను ప్రశ్నించగా వారి కలయిక అనైతికమైనదని గాంధీమోహన్ తెలిపారు.పవన్‌కల్యాణ్ తూ॥గో॥ జిల్లాలో పర్యటన ప్రారంభమైనదని, జనసేన పార్టీని గెలిపించాలని గాంధీ కోరారు.

## యలమంచిలిలో సిఎం కప్ జిల్లా హాకీ టోర్నమెంట్

- నేటి నుండి 5వ తేది వరకు టోర్నమెంట్

యలమంచిలి : హాకీ క్రీడకు ప్రసిద్ధి చెందిన యలమంచిలిలో జిల్లా స్థాయి హాకీ టోర్నమెంట్ న్విహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని టోర్నమెంట్ నిర్మహణ కమిటీ ఆర్గనైజింగ్ కన్వీనరు, కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఆర్.వి. అప్పారావు తెలియజేశారు. ఈ నెల 3, 5 తేదిల్లో ఈ టోర్నమెంట్‌లో జిల్లాలోని ఏ పాఠశాల నుంచైనా హాకీ టీములు పాల్గొన వచ్చునని ఆయన తెలియాజేశారు. ఏపీ సీఎం కప్ టోర్నమెంట్ నిర్వహించడంలో పాటు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అండర్ 14, అండర్ 17 బాల, బాలికల జిల్లా జట్లను కుడా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంట్ ప్రభుత్వ రాజీవ్ క్రీడా మైదానంలో జరుగుతుం దన్నారు.

ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, ఎమ్మెల్సీ చలపతిరావు, జడ్పీ ఛైర్‌పర్సన్ లాలం భవానీలు పాల్గొంటారని చెప్పారు.

## అయినాడ గ్రామంలో గ్రామదర్శిని



భీముని పట్టణము : భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ విజయ్ బాబు పద్మ నాభం మండలం అయినాడ గ్రామంలో శుక్రవారం గ్రామ దర్శిని కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పద్మనాభం మండలంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో పద్మనాభం మండల పార్టీ అధ్యక్షుడు కాళ్ల నగేష్, జడ్పీటీసీ దామోదర రావు , జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలా వతి, ఆనందపురం మండల పార్టీ అధ్య క్షుడు బి ఆర్ బి నాయుడు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# దేశ సుభిక్షత కోసమే అతిరుద్రం

**- గత 11 సంవత్సరాలుగా యాగ నిర్వహణ - యాగంలో పాల్గొన్న 300 మంది రుత్వికులు**

**- అతిరుద్రానికి శ్రీచరణుల దివ్యాశీస్సులు**



పెందుర్తి : లక్ష్మీ చండీయాగం, అతిరుద్ర యాగం నిర్వహణతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సకాలంలో కురవాలని, తద్వారా ప్రజలంతా ఆనందంగా ఉండాలని కోరుతూ విశాఖ శ్రీ శారదా పీఠంలో షణ్మత స్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి దివ్యమంగళాశీస్సులతో శ్రీ బాలస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా యాగాన్ని ప్రారంభించారు. ఈ యాగ నిర్వహణ మాజీ యం.పీ. డాక్టర్ సుబ్బరామిరెడ్డి నిర్వహిస్తున్నట్లు, ఇది 12వసారి కావడం గొప్ప విషయమని శ్రీచరణులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహాస్వామి మాట్లాడుతూ ఉదయం గోపూజతో ప్రారంభమైన ఈ కార్యక్రమం గణపతిపూజ, దీక్షాధారణ, రుత్విగ్వరుణం, అగ్నిమథనం తదితర కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ మహా క్రతువులో వివిధ రాష్ట్రాల నుండి సుమారు 300 మంది రుత్వికులు పాల్గొన్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా మహాస్వామి అనుగ్రహ భాషణం చేస్తూ ప్రతీ సంవత్సరం ఈ యాగాన్ని నిర్వహిస్తున్నట్లు, దీని ద్వారా వర్షాలు సకాలంలో కురుస్తున్నాయని, ప్రజలందరూ సుఖసంతోషాలతో కాలాన్ని గడపాలని అమ్మవారిని కోరుకుంటూ లోకకల్యాణార్థమై ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డాక్టర్ సుబ్బరామి రెడ్డి మాట్లాడుతూ మహాస్వామి వారికి మా కుటుంబమంటే ఎనలేని ప్రేమయని, ఇక ముందుకూడా ఈ యాగాన్ని ఎప్పటిలాగే కొనసాగించేందుకు ప్రయత్నిస్తానని తెలియజేశారు. ఈకార్యక్రమంలో పీఠం ట్రస్టీ ఆర్. శ్రీనివాస్, ప్రభుత్వ మాజీ విప్ ద్రోణంరాజు శ్రీనివాస్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు బెహరా భాస్కరరావు, సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రమణి కుమారి, మరియు అదిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎర్నన్న వర్ధంతి సభలో అచ్చెన్న కంటతడి




శ్రీకాకుళం: టీడీపీ నేత, కేంద్ర మాజీ మంత్రి కింజరపు ఎర్రన్నాయుడు వర్ధంతి సభలో ఆయన సోదరుడు, రాష్ట్ర మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు కంటతడి పెట్టుకున్నారు. ఎర్రన్నా యుడు ఆరో వర్ధంతిని శుక్రవారం అధికారికంగా నిర్వహించారు. ఎర్రన్నాయుడు స్వగ్రామమైన నిమ్మాడలోని ఘాట్ వద్ద ఆయన సోదరుడు అచ్చెన్నాయుడు, కుమారుడు ఎంపీ రామ్మోహన్ నాయుడు, భార్య విజయలక్ష్మి, ఇతర కుటుంబ సభ్యులు, టీడీపీ నేతలు నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సంస్మరణ సభలో మంత్రి అచ్చెన్నాయుడు ఉద్వేగాన్ని ఆపుకోలేక కన్నీరు పెట్టుకున్నారు.

## నా పోటీపై తుది నిర్ణయం చంద్రబాబుదే

గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్

గన్నవరం: వచ్చే ఎన్నికల్లో తాను ఎలా పోటీ చేయాలన్న దానిపై తుది నిర్ణయం పార్టీ చీఫ్ చంద్రబాబుదేనని కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అన్నారు. గతంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యే టిక్కెట్ ఆశిస్తే ఎంపీ టిక్కెట్ ఇచ్చారని, ఆ తర్వాత ఎంపీ టిక్కెట్ ఆశిస్తే ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చారని అన్నారు. తాను నాలుగున్నరేళ్లుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ, సేవా, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నానని వంశీ చెప్పారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## రోలుగుంట తహశీల్దార్‌గా జాన్సన్ బాధ్యతలు స్వీకరణ



రోలుగుంట : రోలుగుంట మండల నూతన తహశీల్దార్ జాన్సన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సిసిఎల్ఎ నుంచి వచ్చినందుకు భూసమస్యలపై పట్టుందని తెలిపారు. ప్రజలు నేరుగా తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి దరఖాస్తులను అందజేయవచ్చునన్నారు. దళారులకు చోటు లేదన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్‌ను మండల టిడిపి సీనియర్ నాయకులు గండి సింహాద్రి, మండల పార్టీ అధ్యక్షులు గుములూరు చంద్ర మౌళి శుభాకాంక్షలు తెలియజేశారు.

**DMK ITI (p)**

TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates

Note: **అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును**

**Sabbavaram, Visakhapatnam (Dt.) 531035**

**Contract: 83090 08289**

**APOSS** (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)

Direct: SSC & Inter ( Any group ) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035 Contact: 9441426955, 7396221464

**SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.,)**

**2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )**

**2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.**

**Sabbavaram, Visakhapatnam (Dt). 531035**

**Contact: 9441426955, 7396221464**

## నేడు నిర్వహించనున్న అలా-హజరత్ కార్యక్రమం విజయవంతం చేయాలి

### వైసీపీ విశాఖ పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షుడు బర్కత్ అలీ



కంచరపాలెం : జివియంసి 40 వ వార్డు పరిధి పంజాబ్ హోటల్ కూడలి వద్ద నేడు శనివారం సాయంత్రం నిర్వహించనున్న ఆలా-హజరత్ సమావేశాన్ని విజయవంతం చేయాలని వైసీపీ విశాఖ పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షుడు బర్కత్ అలీ ఈమేరకు స్థానిక ముస్లిం సోదరులతో శుక్రవారంఉదయం తన కార్యలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ అలా-హజరత్ 100 వ సమావేశానికి దేశం లో ఉన్న ప్రముఖ ముస్లిం మత పెద్దలు పాల్గొని తమ సందేశాన్ని వినిపి స్తారని అన్నారు. జిల్లాలో పలు మస్జిద్‌ల నుండి పెద్ద సంఖ్యలో ముస్లిం మత పెద్దలు ముస్లిం సోదరులు సమావేశానికి హాజరు కానున్న నేపథ్యంలో వారికి ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఈసందర్బంగా బర్కత్ అలీ తెలియజేశారు.

# పెద్దాపురం టీడీపీకి షాక్

### టీడీపీ 16వవార్డు కౌన్సిలర్ వైయస్ఆర్‌సీపీలో చేరిక



పెద్దాపురం: పెద్దాపురం పురపాలక సంఘంలో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ శ్రీ సయ్యద్ అబ్దుల్ కరీం (జానీ) భార్య 16వవార్డు కౌన్సిలర్ సయ్యద్ బీబీ అమీను శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు దర్గా ప్రాంగణంలో వైయస్ఆర్‌సీపీ కో-ఆర్డినేటర్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో వైయస్ఆర్‌సీపీలో చేరారు. దొరబాబు వారికి వైకాపా కండువా కప్పి దర్గా సాక్షిగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్ బీబీ అమీనా మాట్లాడుతూ కౌన్సిలర్ మహిళకు గౌరవం లేదని, వైస్ ఛైర్మన్ కురుపూరి రాజు, కౌన్సిలర్ బేదంపూడి సత్తిబాబులు మహిళలను అవమానిం చారని, ఛైర్మన్ సూరిబాబురాజు పట్టించుకోలేదని అన్నారు. కౌన్సిల్ సమావేశంలో ఎన్నడూ మాట్లాడనివ్వలేదని, లేచి ప్రశ్నిస్తే, తన మాట మాత్రమే వినమని ఛైర్మన్ ఆదేశించడం బాధ కలిగినదని, అందుకే జగన్ వైయస్ఆర్‌సీపీలో చేరుతున్నానని ఆమె తెలిపారు.

సయ్యద్ అబ్దుల్ కరీం (జానీ) మాట్లాడుతూ అన్యాయంగా నన్ను టీడీపీ పార్టీ నుండి తొలగించారని, కనీసం సమాచారం కూడా ఇవ్వలేదని, పట్టణంలో జరుగుతున్న అన్నా క్యాంటీన్, ఇతర పనులలో అనేక అవినీతి జరుగుచున్నదని, దానిని ప్రశ్నించినందున, నన్ను టీడీపీ సభ్యత్వం రద్దు చేశారని అన్నారు. రాజశేఖరరెడ్డి ముస్లింలకు 4శాతం రిజర్వేషన్ కల్పించారని, దేవులూరి దొరబాబు నేతృత్వంలో జగన్ నాయకత్వంలో ఉన్న వైయస్ ఆర్‌సీపీలో మేము చేరడం జరిగినదని జానీ తెలిపారు. కోఆర్డినేటర్ దొరబాబు మాట్లాడుతూ పెదా॥ పట్టణ, నియోజకవర్గ ప్రజలందరికి వారి అభివృద్ధికి, సంక్షేమానికి ఎల్లవేళల అందు బాటులో ఉంటానని తెలిపారు. ఈ సమావేశంలో అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు వైయస్ఆర్‌సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో గోలి వెంకట అప్పారావు చౌదరి, దవులూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ ఆఫ్ బరోడాలో విజిలెన్స్ వారోత్సవాలు



విశాఖపట్నం: బ్యాంక్ ఆఫ్ బరోడా విశాఖపట్నం రీజియన్ విజిలెన్స్ వారోత్సవాలను గత నెల 29వతేదీ నుంచి ఈనెల 3వతేదీ వరకు నిర్వహించింది. సంస్థ ఉద్యోగులు రీజనల్ కార్యాలయం సిబ్బంది, వివిధ బ్రాంచీల సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వాకథాన్ కార్యక్రమంలో వీరంతా పాల్గొన్నారు. కార్పొరేట్, ఇనిస్టిట్యూషనల్ రిలేషన్స్ ప్రధాన అధికారి నగేష్ శ్రీవాస్తవ పాల్గొన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా జోనల్ హెడ్ (బెంగళూరు) బీరేంద్రకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీరేంద్ర కుమార్ మాట్లా డుతూ ప్రతీ సంవత్సరం విజిలెన్స్ వారోత్సవాలను నిర్వహించడం జరుగు తోందన్నారు.

అవినీతి నిర్మూలన దిశగా నూతన భారతా వనిని నిర్మించడా నికి భాగస్వాములు కావా లని కోరారు.

నగేష్ శ్రీ వాస్తవ మాట్లాడుతూ సాంకేతిక సహకారంతో సమర్థవంతమైన, అవినీతిరహిత సేవలు అందించడం సాధ్యపడుతోందన్నారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎంఇ ఎల్ఎఫ్ ప్రాంగణాన్ని ఆయన ప్రారంభించారు. రీజనల్ హెడ్, జిఎం ఎం.శేషగిరిరావు మాట్లాడుతూ ప్రజల్లో అవి నీతి నిర్మూలనపై అవగాహన కల్పించే లక్ష్యంతో విజిలెన్స్ అవేర్‌నెస్ వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఏజిఎం, డిఆర్ఎం శైలేంద్ర కుమార్ సింఘ్ సమర్పణ చేశారు. ఈ కార్య క్రమంలో జి.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పరవాడలో ఘనంగా శివాలయం ప్రారంభం

**- ముఖ్య అతిధిగాగా ఎమ్మెల్యే బండారు**

**- అన్నసమారాధనకు విశేష స్పందన**



పరవాడ: మండలకేంద్రమైన పరవాడలో శుక్రవారము స్ధానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి చేతులు మీదగా శివాలయం ప్రారంభం అంగరంగ వైభవంగా జరిగింది. అయన్ను వేదపండితులు వేదమంత్రాలుతో ఆహ్వానించి స్వాగతము పలికారు. అన్ని రకాల పార్టికి చెందిన నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరము మధ్యాహ్నం ఎర్పాటు చేసిన అన్నసమారాధనకు ప్రజలు వద్దనుండి విశేష స్పందన లభించింది. ఎంపీపీ మాసవరపు అప్పల నాయుడు, జడ్పిటిసి పైలజగన్నాధ రావు, వైసిపి పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అన్నంరెడ్డి అదీప్ రాజ్, తాజా మాజీ సర్పంచ్ చుక్కరాము నాయుడు,ఎంపిటిసి సభ్యులు వైసిపి రాష్టసిఇసి సభ్యులైన పైలశ్రీనువాసురావు, మండల వైసిపి అధ్యక్షులు, ఎంపిటిసి సభ్యులైన సిరపురపు అప్పల నాయుడు, పైల పోతినాయుడు, వైసిపి యాభైఅరోవ వార్డు నాయకులు ఇల్లపు ప్రసాద్, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పైలరామచంద్రరావు, జన్మభూమి కమిటీ సభ్యులు రెడ్డిశ్రీనువాసురావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పోతల అప్పల నాయుడు, పైల అప్పల నాయుడు, చుక్కరవికుమార్, పైల హరేష్, బండారు రామారావు, బండారు సత్యనారాయణ, రొంగలి అప్పలనాయుడు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను గుర్తించేందుకే గ్రామదర్శి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుర్ల లక్ష్మీనారాయణ

గొలుగొండ : సమస్యలను గుర్తించేందుకే గ్రామదర్శి కార్యక్రమం ఉద్దేశ్యమని ఎంపిపి సుర్ల లక్ష్మీ నారాయణ అన్నారు. శుక్రవారం రావణా పల్లి గ్రామంలో గ్రామదర్శిని కార్యక్రమం జరిగింది. ముందుగా అంగన్వాడీ కేంద్రాన్ని, రేషన్ దుకాణాన్ని పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి గ్రామదర్శిని సరైన వేదిక అన్నారు. గ్రామంలో సంపూర్ణ పారిశుధ్యానికి అందరూ సహకరించాలన్నారు. స్వైన్‌ఫ్లూ పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సువర్ణరాజు, తహశీల్దార్ పి. అంబేద్కర్, ఇరిగేషన్ జెఇ రామన్నపాత్రుడు, వ్యవసాయ అధికారి మధుసూదనరావు, పిఆర్‌జెఈ ఢిల్లీ ఈశ్వరి, ఈఒపిఆర్‌డి త్రిమూర్తులు, నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లి సత్తిబాబు, మాజీ సర్పంచ్ కొల్లి సత్యనారాయణ, పశువైద్యాధికారిని అశ్విని, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సత్యవతి, పంచాయతీ కార్యదర్శి అప్పారావు, పలు మండల శాఖలా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డీసీపీ-1గా బాధ్యతలు స్వీకరించిన ఎం.రవీంద్రనాథ్‌బాబు



విశాఖపట్నం: డీసీపీ-1గా బాధ్యతలు స్వీకరించిన ఎం.రవీంద్ర నాథ్‌బాబుని విశాఖపట్నం సీపీ ఆఫీస్ నందు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సమైక్య సంక్షేమ సంఘం అధ్యక్షుడు దువ్వారపు రామారావు ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి నరవ పైడిరాజు ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కార్యదర్శి దేవగుప్త రమేష్, బీసీ నాయకులు పొన్నాడ మోహన్‌రావు, చిత్రాడ అప్పారావు, పెద్దపాటి వెంకటప్పయ్యశాస్త్రి, ఆర్.శ్రీనివాసరావు, రామాంజనేయులు, ఎం.కనకమహాలక్ష్మి, రొట్ట అప్పారావు, అనసూయమ్మ తదితరులు కలిశారు.

# కనకమహాలక్ష్మికి నృత్య కళారత్న బిరుదు ప్రదానం



విశాఖపట్నం: మహారాష్ట్ర ముంబై నగరంలో ది బాంబే ఆంధ్ర మహాసభ ఇటీవల నిర్వహించిన సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమంలో విశాఖ పాతనగరం ఆర్యవైశ్య సంఘం దగ్గర ఉన్న సిద్ధి వినాయక క్లాసికల్ డాన్స్ శిక్షణ సంస్థ నృత్య ఉపాధ్యాయులు కనకమహాలక్ష్మికి నృత్య కళారత్న బిరుదుతో సత్కరించారు. శిక్షణ సంస్థకు చెందిన చిన్నారులు ప్రదర్శించిన నాట్యాంశాలుకు ముగ్ధులై ఆంధ్ర మహాసభ నిర్వాహకులు ప్రశంసాపత్రాలు మెమొంటో బహుకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ముంబై ఆంధ్ర మహాసభ నిర్వాహకులు రాధామోహన్, తాళ్లపాక సందీప కుమార్ పాల్గొన్నారు.

# హుద్‌హుద్ ఇళ్ళు ప్రారంభించిన మంత్రి కాల్వ శ్రీనివాసరావు



అచ్యుతాపురం: మత్స్యకారులకు పలు సంక్షేమ పథకాలు అమలు చేసారని, 50 సంవత్సరాలకే మత్స్యకారులకు ఫించన్ అందజేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని గృహ నిర్మాణ శాఖా మంత్రి కాల్వ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలో హుద్‌హుద్ తుఫానుకి పూర్తిగా ఇల్లు కోల్పోయిన పూడిమడక మత్స్యకారులకు ప్రభుత్వం నిర్మించిన 400 ఇళ్ళు మంత్రి కాల్వ శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయడంలో ఎటువంటి జాప్యం లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించే వ్యక్తి చంద్ర బాబన్నారు.

ఈ సందర్భంగా యలమంచిలి ఎమ్ఎల్ఎ పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ మరో 500 జీ+1 ఇళ్లు అర్హులైన మత్స్యకారులకు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లాలం భవాని బాస్కర్, ఎమ్‌పిపి రాజాన రమేష్ కుమార్, జెడ్‌పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, హౌసింగ్ ఎఇ ప్రసాద్‌రావు, ఎఎమ్‌సి చైర్మెన్ దూళి రంగ నాయకులు, మాజీ సర్పంచ్ మేరుగు కొండమ్మ బాపు నాయుడు, వైస్ ఎమ్‌పిపి ఉమ్మిడి కాసు లమ్మ అప్పారావు, మాజీ ఉప సర్పంచ్ గంగిరి రాజు, పొన్నమల్ల కొండ బాబు, లాలం నాగేశ్వర్రావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టీడీపీతోనే అభివృద్ధి

### అయ్యన్న యువసేన అధ్యక్షులు విజయ్



నర్సీపట్నం : రాష్ట్రం టీడీపీతోనే అభివృద్ధి చెందుతుందని అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ అన్నారు. శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీలోని 22వ వార్డు బొంతువీధి, గంగాధర్ థియేటర్ వీధుల్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలు విజయ్‌కు అడుగడుగునా హారతులు పట్టి బట్టులు పెట్టారు. యువకులు విజయ్ వెంట ఉత్సాహంగా నడిచారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికి అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి తనయుడు రాజేష్, యువకులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE VI ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**

**O.S.725/2018**

**Between :**
**K.Krishna ...Plaintiff**
**And:**
**Gali Srinivasa Rao ...Defendant**

**NOTICE**

**To**
**Gali Srinivasa Rao**
**S/o.Late Anna Rao**
**Hindu, 50 yrs, D/no.45-2-60/58/7,**
**Ramachandra Nagar, Akkayyapalem,**
**Visakhapatnam-16.**

Please take notice that the above named Plaintiff has instituted the above case against you and the same stands posted to **03-12-2018** for your appearance, on that day at **10-30 A.M.** you should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.

**Cheemalapati Sriramamurthy**
**Cheemalapati Sekhar**
**Advocate**
**Visakhapatnam.**
**Cell: 99481 16888**

**LOSS OF ORIGINAL DOCUMENTS**

**This is to inform all the public that the below addressed person has lost her original Sale deed vide document No: 3750/2003 registered at S.R.O. Gopalapatnam, Visakhapatnam while travelling by an auto from Muralinagar to N.A.D. Kotha Road on 31.10.2018 If any one found the same may be pleased to handover to the following address**

**PUJARI SARALA**
**W/O Late P. Eranna**
**D.No. 58-15-78**
**Santhi Nagar**
**NAD Kotha Road**
**Visakhapatnam**
**Cell No. 7569554811**

# స్వార్థ రాజకీయాలతో అధికారాన్ని చేపట్టలేరు

**- ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలేశారు - రానున్నది రాజన్న రాజ్యమే**

**- వైఎస్ఆర్ సీపీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి**



విశాఖ సిటీ : పాలకులు ప్రజా సంక్షేమాన్ని మరిచి కుటిల రాజకీయాలతో స్వప్రయోజనాల కోసం వెంపర్లాడుతున్నారని, స్వార్థ రాజకీయాలు చేస్తే అధికారాన్ని చేపట్టలేరని వైఎస్ఆర్ సీపీ విశాఖ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి తెలియజేశారు. జగనన్నకు తోడుగా రావాలి జగన్.. కావాలి జగన్.. కార్యక్రమంలో భాగంగా గడప గడపకూ జగనన్న నవరత్నాలు కార్యక్రమం శుక్రవారం 19వ వార్డు ప్రెసిడెంట్ నెక్కల త్రినాధ్, 20వ వార్డు ప్రెసిడెంట్ పీతల వాసు ఆధ్వర్యంలో 188, 198వ బూత్‌ల పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్ఆర్ సీపీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డా. పీవీఆర్ ఇంటింటికీ వెళ్లి జగనన్న నవరత్నాల బ్రోచర్లను అందజేస్తూ అందులో పొందుపర్చిన 9 సంక్షేమ పథకాలపై విశదీకరించారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలు మళ్లీ రాజన్న రాజ్యాన్ని చూస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుత పాలకులు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశారని, దక్షిణ నియోజకవర్గంలో ప్రజా సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయని వాటి పరిష్కార దిశగా ప్రజా ప్రతినిధులు ప్రయత్నాలు చేయడం లేదని ఆయన ఎద్దేవా చేశారు.

ముఖ్యంగా ఈ ప్రాంతంలో ప్రజలకు వసతి, తాగునీరు, వైద్య, విద్య, ఉచితంగా అందించిననాడే పాత నగరం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి గుత్తుల నాగభూషణం, ఎస్సీ సెల్ సెక్రటరీ బోని దేవ, పార్లమెంటరీ జిల్లా సెక్రటరీ బొడ్డేటి ప్రసాద్, జాయింట్ సెక్రటరీ రమేష్, మాజీ కార్పొరేటర్ రాము, 23వ వార్డు యూత్ ప్రెసిడెంట్ సూర్య, 20వ వార్డు నాయకులు కోరాడ సురేష్, అడపా శివ, గవర మహేష్, ఆకుల శ్యామ్, సూరిబాబు, పి. నాగమణి, జి. శ్రీను, ఎన్ సంతోష్, మరియు అధిక సంఖ్యలో మహిళలు యువత పాల్గొన్నారు.



## ప్రజావసరాలకు గుర్తించిన పనులకే ప్రాధాన్యం

**ఎంపిపి సుకల రమణమ్మ**



నర్సీపట్నం : ప్రజావసరాలకు గుర్తించిన పనులకే ప్రాధాన్యం ఇస్తామని ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు. ఉపాధి హామీ పథకంలో పనులు గుర్తింపు కోసం ధర్మసాగరం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎంపిపి సుకల రమణమ్మ మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల ద్వారా చేపట్టే పనులను గుర్తించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ప్రజావసరాలకు ప్రజలందరూ గుర్తించిన పనులు మాత్రమే ఉపాధి హామీలో చేపడతామన్నారు. అనంతరం గ్రామస్థుల నుండి పనుల గుర్తింపు కై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం మండల అధికారితో పాటు పంచాయతీ కార్యదర్శి, వీఆర్పీ పాల్గన్నారు.

## 14న ఓల్డేజ్ హోం వార్షికోత్సవం

యానాం: గత 20 ఏళ్లుగా వృద్ధులకు, అనాధలకు పలు సేవలందిస్తున్న యానాం ఓల్డేజ్ హెూం వార్షికోత్సవాన్ని ఈ నెల 14న ఘనంగా నిర్వహిస్తున్నట్లు పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా మైదానంలో నిర్వహించనున్న వార్షికోత్సవానికి హెూం శాఖ కార్యదర్శి మనోజ్ ఫరీదా, పుదుచ్చేరి డీజీపీ పుండరీనంద, జాతీయ మత్స్య అభివృద్ధి మండలి ముఖ్య కార్యనిర్వహణాధికారి ఐ. రాణి నందిని, జస్టిస్ ఈశ్వరయ్య, గుజరాత్ సర్వశిక్ష అభియాన్ పీడీ పొనుగుమట్ల భారతి, సిబిఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, పుదుచ్చేరి అసిస్టెంట్ కలెక్టర్ అభిషేక్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరౌతారన్నారు. ఈ సందర్భంగా ఓల్డేజ్ హెూం పుస్తకాన్ని ప్రజలకు అందుబాటులోనికి తీసుకువస్తానన్నారు. ఓల్డేజ్‌హెూంపై 20 నిముషాలు టెలీఫిల్మ్, ఒక గంట జీటీవీ 150 మంది కళాకారులతో ప్రదర్శనలు ఉంటాయ న్నారు. యానాం ప్రాంతానికిచెందిన మాజీ సైనికులు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు, 10వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులకు తర్ఫీదునిచ్చిన ఉపాధ్యాయులను, పతకాలు సాధించిన క్రీడాకారులు, చిత్రకారులను సత్కరించనున్నామ న్నారు.

***యానాంకు జోడు కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు!***

పుదుచ్చేరి వ్యాప్తంగా కాంగ్రెస్, డీఎంకె పార్టీలకు చెందిన నాయకులకు 29 కార్పొరేషన్ల ఛైర్మన్ పదవులను ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నా యని, ఇందులో యానాంలోని రెండు కులాలకు చెందిన నాయకులకు ఛైర్మన్ పదవులు వరించ నున్నాయని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. యర్రా గార్డెన్స్‌లోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పని చేసిన నాయకులకు ఛైర్మన్ పదవులతో వారికి మరింత బాధ్యతలు అప్పగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. గత సోమవారం ఏఐటీసీ అధ్య క్షుడు రాహుల్ గాంధీకి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అధిష్టానం పరిశీలన తరువాత ఛైర్మన్ పదవులు ఎవరెవరికి దక్కుతాయనేది వెల్లడిస్తామ న్నారు. యానాంలోని బ్లాక్ కాంగ్రెస్ కమిటీ, స్టేట్ కాంగ్రెస్‌లో ఉపాధ్యక్ష పదవి, ప్రధాన కార్యదర్శి పదవులకు యానాం నుండి ప్రతిపాదనలు నియమించేలా చర్యలు చేపడతామన్నారు. ఈ నెల 9న ఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిని కలిసి గృహ నిర్మాణానికి నిధుల కేటాయింపుపై వినతిపత్రాలు ఇవ్వనున్నామన్నారు. నారితోపాటు ఐఎఎస్ అధికారి జహర్ కూడా రానున్నామన్నారు.

## ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో శుక్రవారం ఘనంగా చండీ హోమం నిర్వహించారు. ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజ,పుణ్య వచనం అమ్మవారికి మూల,మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు.11గం.లకు పూర్ణహుతి గావించారు.

పూజా కార్యక్రమాలను ప్రధాన అర్చకులు గాడేపల్లి.వెంకట్రావు ఆద్వర్యంలో కూచిభట్ల. ప్రసాద్, చల్లపిళ్ళ.ప్రసాద్ మరియు వేదపండితులు, అర్చకులు

నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఈవో ఎమ్.జితేంద్ర,ఏసి ఈరంకి.జగన్నాధరావు,ఏఈవో ప్రసాద్, సూపరింటెండెంట్ గొల్లు.సత్యనా రాయణ, టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీనారాయణ,పాలకమండలి సభ్యులు కొత్త.కొండబాబు మరియు ఆలయ సిబ్బంది, గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

వేదపం డితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదాలు అందజేసారు.

## ఘనంగా ప్రారంభమైన సత్యదీక్షలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ సత్రదేవుని ఆలయంలో శ్రీ సత్యదీక్షలు శుక్రవారం ఘనంగా ఆచరించారు.ముఖ్యంగా శ్రీ సత్యదేవునికి అనగా హరిహరాధులకు కార్తీకమాసము చాలా ప్రీతికరమని,పవిత్రమైనదని కావున ఈ మాసము నందు శ్రీ సత్యదేవ దీక్ష ఆచరించిన దీక్ష వ్రతాదులకు విశేష ఫలితమని పురాణ ములు చెప్పుచున్నవి.కార్తీక ౼మాసము నందు క్షిరాబ్ది ద్వాదశి రోజున(ఉత్తాన ఏకాదశి)శ్రీ మహావిష్ణువు పాల సముద్రము నుండి బృందావనమునకు (తులసీవనం) ప్రవేశ సమయము కావున ఆ కాలము నందు చేసిన దీక్ష వ్రతాదులకు అత్యంత పుణ్య ఫలదాయకం మరియు విష్ణుమూర్తి తినే స్వయంగా దీక్షను స్వీకరించిన భక్తులు కోరిన కోర్కెలు నెరవేర్చును.కావున ఈ ఆలయంలో అనగా సత్యదేవుని ఆలయంలో శ్రీ సత్య దీక్షలు శుక్రవారం నుండి ప్రారంభమై 30వ తారీఖు వరకు అనగా 27 రోజులు అలాగే 18రోజుల దీక్ష 11వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఉండును.

## సమస్యలు పరిష్కరించడమే గ్రామదర్శి ఉద్దేశ్యం

**తహశీల్దార్ కనకారావు**

నాతవరం : సమస్యలను పరిష్కరించడమే గ్రామదర్శి ఉద్దేశ్యమని తహశీల్దార్ కనకారావు అన్నారు. శుక్రవారం నాతవరం మండలం డొంకాడ అగ్రహారం గ్రామంలో గ్రామదర్శి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అధికారుల బృందం గ్రామంలో పర్యటించి గ్రామస్థులతో మాట్లాడి వారి అవసరాలు, సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామసభలో తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామదర్శినితోనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. గ్రామాల్లో సమస్యలను, అవసరాలను గుర్తించి వాటి పరిష్కారం చేయడమే గ్రామదర్శిని లక్ష్యమన్నారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఒ శ్రీనివాస్, ఏపిఎం మంగ, ఏఒ చిరంజీవి, సీనియర్ అసిస్టెంట్ శ్రీను, అధికారులు పాల్గొన్నారు.

## నిర్వాహకులే గుడ్లను అందించాలి

రావికమతం : పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి నిర్వాహకులే వారానికి ఐదు రోజుల విద్యార్థులకు గుడ్లు అందించాలని మండల విద్యాశాఖాధికారి కాగిత అప్పారావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. భోజన పథకానికి పాఠశాలకు గుడ్లు సరఫరా చేసే ఏజెన్సీ కాంట్రాక్టు గత నెలతో ముగిసిందన్నారు. ఈ మేరకు గతంలో మాదిరిగా భోజన పథకం నిర్వాహకులే విద్యార్థులకు గుడ్లు కొనుగోలు చేసి వారానికి ఐదు రోజులు భోజనంతో పాటు అందించాలని తెలిపారు.

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాజన్న దొర బాబు

నర్సీపట్నం : తమ సొమ్ము తమకు తిరిగి ఇవ్వాలంటూ శాంతియుతంగా దీక్ష చేపట్టిన అగ్రిగోల్డ్ బాధితులను అరెస్టు చేయడం అక్రమమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాజన్న దొరబాబు పేర్కొన్నారు. కేవలం స్వార్థ రాజకీయాల కోసం తన కుర్చీని కాపాడుకోవడం కోసమే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి అగ్రిగోల్డ్ బాధితుల ఆక్రందన కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నాడు డిపాజిట్లు చేసుకున్న వారికి తిరిగి ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని ప్రశ్నించారు. సామాన్యుల పై పోలీసుల వారి కులాన్ని ప్రదర్శించడం మానుకోవడం మంచిదని హెచ్చరించారు. అదేవిధంగా నర్సీపట్నం సిపిఐ మండల కార్యదర్శి బుజ్జి, అంగన్వాడి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం.అప్పలరాజు, బిఎస్పి నాయకులు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటువంటి పరిణామాలను ప్రభుత్వం మానుకోవడం మంచిది రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై ముఖ్యమంత్రి ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా ముందుగానే సమాచారం తెలుసుకుంటున్నారు.

తద్వారా అగ్రిగోల్డ్ బాధితుల ముందే గ్రహించి ఉంటారు అని నమ్ముతున్నారు అటువంటప్పుడు శాంతియుతంగా దీక్ష చేస్తున్న వారిని అరెస్టు చేయించడం ముఖ్య మంత్రికి తగునా అని ప్రశ్నించారు.

## ప్రైవేటు స్కూల్ బస్సుల యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రైవేటు స్కూల్ బస్సుల యూనియన్ నూతన కార్యవర్గం

నర్సీపట్నం : నర్సీపట్నం డివిజన్ శ్రీలక్ష్మి గణేష్ ప్రైవేటు సంస్థల బస్సుల యూనియన్(సిఐటియు) అనుబంధం సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎన్టీఆర్ మినిస్టేడియంలో నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. గౌరవఅధ్యక్షులుగా కొల్లాన వెంకటరామనూకరాజు, అధ్యక్షులు సిహెచ్.ఏడుకొండలు, ఉపాధ్యక్షులు కె.నాగేశ్వరరావు, కార్యదర్శి పి.శాంతారావు, సహాయ కార్యదర్శి పఠాన్ జాకీర్, కోశాధికారి కె.వెంకటరమణ, సభ్యులుగా షేక్ ఇస్మాయిల్, పోతల గోవిందరావు, దన్నిన రమణబాబు, లంక అప్పారావు, లంక సూర్యనారాయణ, చేబ్రోలు శ్రీనివాసరావు, జామిరెడ్డి రాము ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది.

## *గంటకు ఒక నోటిఫికేషన్...నిమిషానికి ఒక పోస్టుపోన్*

**- డిఎస్సీ పోస్టుల సంఖ్య పెంచండి - కలెక్టరేట్ వద్ద డిఎస్సీ అభ్యర్థుల ధర్నా**



కాకినాడ : డిఎస్సీ పోస్టుల సంఖ్యపెంచాలంటూ శుక్రవారం అభ్యర్థులు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.23వేల పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 7వేల325 పోస్టులకు నోటిఫికేషన్‌జారీ చేయడంపట్ల అభ్యర్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు.గత 4సం॥లుగా డిఎస్సీ కోసం ఎంతో ఆశతో ఎదురుచూచిన తమను ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేష్ నిరాశ పరచిందని కన్నీటి పర్యాంతమయ్యారు.ఒక పోస్టుకు 2వేల మంది పోటీ పడే పరిస్థితి నెలకొందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గంటకు ఒక నోటిఫికేషన్,నిమిషానికి ఒకపోస్టుపోన్ వంటి నిర్ణయాలతో నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతుందని ఇటు వంటి విదానం వీడాలన్నారు.

అలాగేపరీక్ష విదానాన్ని రాతపూర్వ కంగా ఆన్‌లైన్‌లో నిర్వహించాలన్నారు. ముందుగా జిల్లా పరిషత్ సెంటర్లో మానవహారం నిర్వమించారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో డిఎస్సీ అభ్యర్దులు పాల్గొన్నారు.

## నేడు జీవీకే ఫ్యాషన్ పార్క్ ప్రారంభం

**- సినీతారలు పాయల్ రాజ్ పుత్... విశ్వంత్ రాక**

**- ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్‌లు**



కాకినాడ : కాకినాడలో జీవీకే ఫ్యాషన్ పార్క్ పేరిట ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక వస్త్ర షో రూమ్ ప్రారంబోత్సవానికి సినీ తారలు హాజరుకానున్నారు. శనివారం మెయిన్ రోడ్ లో ప్రారంభం కానున్న ఈ జీవీకేఫ్యాషన్ పార్క్‌కు ఆర్ ఎక్స్ 100 ఫేమ్ పాయల్ రాజ్ పుత్, కేరింత ఫేమ్ విశ్వంత్ దుడ్డంపూడిలు హాజరు కానున్నారు. ఉప ముఖ్యమంత్రి,హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప , కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, మాజీ ఎం ఎల్ ఏ లు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, కురసాలు కన్నబాబు, ఎంపీ తోట నరసింహం, మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడునున్న దొరబాబు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సెక్రటేరియట్ ప్రతినిధి నాగులపల్లి శ్రీకాంత్, ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, నగరంలోని పలువురు ప్రముఖులు పాల్గొన నున్నారు. జివికే షోరూమ్ డైరెక్టర్ కృష్ణమూర్తి... తన సిబ్బందితో అతిథులకు ఏర్పాట్లు చేయనున్నట్టు తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా కిడ్స్,లేడీస్,జంట్స్ వేర్ లపై ప్రత్యేక డిస్కౌంట్ ఇవ్వనున్నామని ఆయన తెలిపారు.

ఈ అవకాశాన్ని జిల్లా వాసులు వినియోగించుకోవాలని ఆయనకోరారు.

# చిత్రభాను

# సవ్యసాచి రివ్యూ








ప్రేమకథల్లో చక్కగా ఒదిగిపోతుంటారు నాగచైతన్య. ఆయనకి విజయాలు ప్రేమకథల రూపంలోనే వచ్చాయి. కానీ కొత్తదనం కోసం వీలు కుదిరినప్పుడల్లా తన శైలికి భిన్నమైన యాక్షన్ కథల్ని చేస్తుంటారు. ఈసారి చందు మొండేటి దర్శకత్వంలో ఆయన మార్క్ కథాంశంతో 'సవ్యసాచి' చేశారు. 'కార్తికేయ'తో మంచి కథకుడిగా గుర్తింపు పొందిన చందు మొండేటి 'ప్రేమమ్' తర్వాత... మళ్లీ తనకి ఇష్టమైన కథతో 'సవ్యసాచి' చేశాడు. గర్భంలోనే ఇద్దరు కవలలు ఒకరిగా కలిసిపోతే ఏమవుతుందనే కాన్సెప్ట్‌తో రూపొందిన చిత్రమిది. మాధవన్ ఇందులో కీలక పాత్ర పోషించడంతో సినిమాపై ఆసక్తి, అంచనాలు పెరిగాయి. మరి ఈ కాన్సెప్ట్, కాంబినేషన్ రేకెత్తించిన ఆసక్తి సినిమాలోనూ కనిపించిందా? 'సవ్యసాచి'గా నాగచైతన్య ఎలా ఉన్నాడు? ఆయనకి ఈ చిత్రంతో ఎలాంటి ఇమేజ్ లభించింది? తదితర విషయాలు తెలుసుకుందాం పదండి...

కథేంటంటే: విక్రమ్ ఆదిత్య (నాగచైతన్య) వాణిజ్య ప్రకటనలు తీసే ఓ దర్శకుడు. ఆరేళ్ల కిందట కాలేజీలో చిత్ర (నిధి అగర్వాల్)ని చూసి ప్రేమిస్తాడు. ఒకరికొకరు దగ్గరయ్యే క్రమంలోనే దూరమవుతారు. ఆరేళ్ల తర్వాత అనుకోకుండా మళ్లీ కలుసుకుంటారు. విక్రమ్ ఆదిత్య వ్యానిషింగ్ ట్విన్ సిండ్రోమ్‌తో పుట్టిన వ్యక్తి. అతనిలో మరో మనిషి కూడా ఉంటాడు. భావోద్వేగానికి గురైనా, ఎక్కువ సంతోషం కలిగినా ఎడమ చేతి వైపున ఉంటూ స్పందిస్తుంటాడు ఆ రెండో మనిషి. ఒకరిలో ఇద్దరున్నారు కాబట్టే తల్లి ఒకరి పేరు విక్రమ్‌గా, మరొకరి పేరు ఆదిత్యగా పిలుస్తుంటుంది. ప్రేయసికి మళ్లీ దగ్గరై ఆనందంగా గడుపుతున్న సమయంలోనే విక్రమ్ ఆదిత్య అక్క శ్రీదేవి (భూమిక) ఇంట్లో బాంబు పేలుతుంది. బావ చనిపోగా, తనకి ఎంతో ఇష్టమైన అక్క కూతురు మహాలక్ష్మి కిడ్నాప్‌కి గురవుతుంది. ఇంతకీ ఆ బాంబు పేలుడు వెనక ఎవరున్నారు? కిడ్నాప్‌కి గురైన అక్క కూతురు మహాలక్ష్మిని విక్రమ్ ఆదిత్య ఎలా రక్షించాడు? ఎడమ చేతిలో ఉన్న ఆదిత్య ఎలా సాయం చేశాడు? ఈ కథలో అరుణ్ (మాధవన్ ) ఎవరు? తదితర విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

ఎలా ఉందంటే: ఆసక్తికరమైన కథ ఇది. వ్యానిషింగ్ ట్విన్ సిండ్రోమ్ లక్షణాల్ని, దాంతో తలెత్తే సమస్యల్ని చర్చిస్తూ కథ మొదలవుతుంది. అయితే ఎత్తుగడలో ఉన్నంత ఆసక్తి ఆ తర్వాత మాయమవడమే ఈ సినిమాకి మైనస్‌గా మారుతుంది. ఒకరిలో ఇద్దరున్నారనే విషయాన్ని పరిచయం చేయడం మినహా ప్రథమార్ధంలో కథేమీ ఉండదు. ఒకొక్క పాత్రని పరిచయం చేస్తూ, కథని సాదాసీదాగా ముందుకు తీసుకెళ్లాడు దర్శకుడు. కళాశాల నేపథ్యంలో వచ్చే సన్నివేశాల్లోనూ, విక్రమ్ ఆదిత్య... చిత్రల మధ్య ప్రేమకథలోనూ కొత్తదనం ఏమీ లేదు. వాళ్లిద్దరి మధ్య ప్రేమ చిగురించే సన్నివేశాలు కూడా క ృతకంగా అనిపిస్తాయి. నాగచైతన్య, వెన్నెలకిషోర్, సత్య తదితరులు చేసిన సందడి అక్కడక్కడా నవ్విస్తుందంతే. కథ అమెరికాకి వెళ్లాక అక్కడ షకలక శంకర్ చేసే హంగామా ఆకట్టుకుంటుంది. అది కూడా కాసేపే.

ద్వితీయార్ధంలోనే సినిమా అసలు కథలోకి వెళుతుంది. బాంబు పేలుడు సంఘటన, అక్క కూతురు కిడ్నాప్ విషయం వెలుగులోకి వచ్చాక దాని వెనక కారణాల్ని విశ్లేషిస్తూ కథానాయకుడు ముందుకు సాగుతాడు. మైండ్ గేమ్ తరహా కథనం మొదలవుతుంది. అయితే ఈ మైండ్ గేమ్‌లో కొత్తదనం కానీ, ఆసక్తికరమైన విషయాలు కానీ లేకపోవడంతో సన్నివేశాలు ఎక్కడా రక్తికట్టించవు. క్లైమాక్స్‌కి ముందు వచ్చే సన్నివేశాలే కాస్త అలరిస్తాయి. విక్రమ్ ఆదిత్య కుటుంబాన్ని టార్గెట్ చేయడం వెనక కారణాలు, అరుణ్ పాత్రలో మాధవన్ నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు, అక్కడ వ్యానిషింగ్ ట్విన్ సిండ్రోమ్‌ని వాడిన విధానం ఆకట్టుకుంటుంది. అభిమానుల్ని, మాస్ ప్రేక్షకుల్ని అలరించే అంశాలు అక్కడక్కడా జోడించినప్పటికీ కథని ఆకట్టుకునేలా చెప్పడంలో మాత్రం లోటుపాట్లు కనిపిస్తాయి.

ఎవరెలా చేశారంటే: నాగచైతన్య, మాధవన్‌ల అభినయం ఆకట్టుకుంటుంది. నిధి అగర్వాల్ తెరపై కనిపించిన విధానం చాలా బాగుంది. ఆమె అందానికి మంచి మార్కులు పడతాయి. భూమిక చిన్న పాత్రలో కనిపిస్తుందంతే. వెన్నెల కిషోర్, సత్య, షకలక శంకర్, సుదర్శన్ పాత్రల పరిధి మేరకు నవ్వించే ప్రయత్నం చేశారు. తాగుబోతు రమేష్ పాత్ర కొత్తగా ఉంటుంది. సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువలు సినిమా స్థాయిని పెంచాయి. యువరాజ్ కెమెరా పనితనం, కీరవాణి సంగీతం సినిమాపై మంచి ప్రభావం చూపించాయి. స్వతహాగా రచయిత అయిన దర్శకుడు చందూ మొండేటి కథ, మాటలు చాలా బాగున్నాయి. అయితే ఆ కథని అదే స్థాయిలో తెరపైకి తీసుకురావడంలో మాత్రం తడబాటుపడ్డారు.

---

# సంక్రాంతి బరిలో చరణ్



రామ్‌చరణ్ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతున్నది. డి.వి.వి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డి.వి.వి దానయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కైరా అద్వాని కథానాయిక. ప్రశాంత్, ఆర్యన్ రాజేష్, స్నేహ ప్రధాన పాత్రలను పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో వుంది. 2019 సంక్రాంతికి చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. నిర్మాత మాట్లాడుతూ పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. రామ్‌చరణ్, బోయపాటి శ్రీను కలయికలో రూపొందుతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. వాటికి తగినట్లుగానే అత్యున్నత ప్రమాణాలతో పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నాం. రామ్‌చరణ్ నుండి అభిమానులు ఆశించే అన్ని హంగులుంటాయి. చిత్రీకరణ తుదిదశకు చేరుకున్నది. ఈ నెల 10వ తేదీతో రెండు పాటలు మినహా టాకీపార్ట్ పూర్తవుతుంది.

ఈ నెల 9 నుండి డబ్బింగ్ కార్యక్రమాల్ని ప్రారంభిస్తాం. త్వరలో చిత్ర ఫస్ట్‌లుక్ విడుదలచేస్తాం. వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రపంచవ్యాప్తంగా సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం అని తెలిపారు. కుటుంబ బంధాలకు వాణిజ్య హంగులను మిళితం చేసి దర్శకుడు బోయపాటి శ్రీను రూపొందిస్తున్న ఈ చిత్రానికి వినయవిధేయరామ అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ ముఖ్య పాత్రలో నటిస్తున్నారు.

# మిస్టర్ పర్‌ఫెక్ట్ దొరకడం కష్టమే..



సినిమాల్లో చాలా వరకు ఆధునిక పాత్రల్లో కనిపించినా నేను పాతకాలం మనిషినే. సంప్రదాయాలకు చాలా విలువిస్తాను అని అంటోంది రాశీఖన్నా. గత కొంతకాలంగా తెలుగుతో పాటు తమిళ చిత్రసీమపై ద ృష్టిసారిస్తున్నదీ ఢిల్లీ సొగసరి. నటనకు ప్రాధాన్యం వున్న పాత్రల్ని ఎంచుకుంటూ గ్లామర్‌డాల్ ఇమేజ్‌ను మార్చుకునే ప్రయత్నాల్లో ఉన్నది.సినిమాలతో బిజీగా ఉన్నా కుటుంబానికి తప్పకుండా సమయాన్ని కేటాయిస్తానని చెబుతోంది. వ్యక్తిగతంగా, వ ృత్తిపరంగా ఎలాంటి సమస్య ఎదురైనా కుటుంబ సభ్యులతో చర్చించే ముందడుగు వేస్తానని అంటున్నది రాశీఖన్నా. పెళ్లి పట్ల తన ఆలోచనలన్నీ సంప్రదాయ పద్ధతిలో ఉంటాయని చెబుతోంది. ఆమె మాట్లాడుతూ కాబోయే భర్త విషయంలో నాకు పెద్దగా కోరికలేమీ లేవు. అతను ఇలాగే వుండాలి అనే నిబంధనలేవీ పెట్టుకోలేదు. అందచందాల కంటే మంచి మనసు ముఖ్యం. దయాగుణం, ఆధ్యాత్మిక భావాలు కలిగిఉండాలి. అహంభావ మనస్తత్వం ఉన్న వారంటే నచ్చదు. అయితే నా ఆలోచనలు, ఊహలకు అనుగుణమైన వ్యక్తి ఇప్పటివరకు నాకు ఎదురవ్వలేదు. ఈ ఆధునిక యుగంలో అలాంటి మిస్టర్ పర్‌ఫెక్ట్ దొరకడం కష్టమే. ఒకవేళ భవిష్యత్తులో నచ్చిన అబ్బాయి తారసపడితే అమ్మానాన్నల అనుమతి తీసుకొనే పెళ్లాడతా అని తెలిపింది. ప్రస్తుతం తెలుగులో విజయ్‌దేవరకొండ సరసన ఓ సినిమాతో పాటు తమిళంలో మూడు చిత్రాల్లో నటిస్తున్నది రాశీఖన్నా.

# రానాతో జోడీగా..



ఫిదా చిత్రంతో యువతరం కలలరాణిగా భాసిల్లింది తమిళ సోయగం సాయిపల్లవి. సినిమాల ఎంపికలో ఆచితూచి వ్యవహరించే ఈ అమ్మడు కథాంశాల పరంగా వైవిధ్యానికి పెద్దపీట వేస్తోంది. తన పాత్ర చిత్రణలో నవ్యత ఉంటేనే సినిమాకు ఓకే చెబుతోంది. అందుకే సాయిపల్లవిని ఒప్పించడం మామూలు విషయం కాదని చెబుతారు. తాజాగా ఈ సొగసరి తెలుగులో మరో చిత్రానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇందులో రానా కథానాయకుడిగా నటించనున్నారు. నీది నాది ఒకే కథ చిత్రం ద్వారా ప్రతిభావంతుడైన దర్శకుడిగా విమర్శకుల ప్రశంసలందుకున్న వేణు ఊడుగుల ఈ చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నారు. పిరియాడిక్ డ్రామాగా ఈ చిత్రం తెరకెక్కనున్నట్లు సమాచారం. కథలోని కొత్తదనం, పాత్ర చిత్రణలోని భావోద్వేగాలు నచ్చడంతో ఈ సినిమాను సాయిపల్లవి అంగీకరించిందని తెలిసింది. త్వరలో ఈ చిత్రం సెట్స్‌మీదకు వెళ్లనున్నట్లు సమాచారం. కాగా ఈ సినిమాకు విరాటపర్వం 1992 అనే పేరును పరిశీలిస్తున్నారట. ప్రస్తుతం సాయిపల్లవి పడి పడి లేచె మనసు చిత్రంలో శర్వానంద్‌కు జోడీగా నటిస్తున్నది. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం డిసెంబర్‌లో ప్రేక్షకులముందుకురానుంది.

## జిల్లాలో ఐదు క్వారీలకు పర్యావణ క్లియరెన్స్

### ఆమోదం తెలిపిన జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం: జిల్లాలో ఐదు క్వారీలకు పర్యావరణ క్లియరెన్స్ మంజూరు చేయడమైనది. శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లాస్థాయి ఎన్విరాన్మెంట్ ఇంపాక్ట్ ఎస్ఎస్మెంట్ అథారిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. రావికమతం మండలం మబుపాకల గ్రామంలో రోడ్ మెటల్, బిల్డింగ్ స్టోన్ మరియు మ్యాను ఫ్యాక్చరింగ్ సాండ్ క్వారీకి, గర్నికం గ్రామంలో రఫ్ స్టోన్ అండ్ గ్రావెల్ క్వారీకి, కసింకోట మండలం బయ్యారం గ్రామంలో రఫ్ స్టోన్ అండ్ గ్రావెల్ క్వారీకి, జి.మాడుగుల మండలం గడుతూరు గ్రామంలో కలర్ గ్రానైట్ క్వారీకి మరియు అనకాపల్లి మండలం కొంచెంగి గ్రామంలో రోడ్ మెటల్ క్వారీకి పర్యావరణ క్లియరెన్సును మంజూరు చేశారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ క్వారీల ఆమోదానికై గ్రామ సభలు నిర్వహించిన తదుపరి మాత్రమే క్వారీ మంజూరుకు ప్రతిపాదిం చాలని గనులు భూగర్భ శాఖ సంచాలకులు జి వి వి ఎస్ చౌదరి ఆదేశించారు.

అనకాపల్లి- ఆనందపురం జాతీయ రహదారికి అవసరమైన గ్రావెల్ క్వారీని మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## అవినీతి నిర్మూలనలో విజిలెన్స్ పాత్ర కీలకం

### విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ డి.కోటేశ్వరావు



విశాఖపట్నం : అవినీతి నిర్మూలనలో విజిలెన్స్ పాత్ర కీలకమని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ డి.కొటేశ్వరావు పేర్కొన్నారు. ఈ మేరకు విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం బుల్లయ్య కాలేజ్, కృష్ణ కాలేజ్ విద్యార్థులకు విజిలెన్స్ పనితీరుపై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటివల కాలంలో ప్రభుత్వ చౌక దుకాణాల్లో నిర్వహించిన దాడుల్లో వేల టన్నుల పిడిఎస్ బియాన్ని స్వాధీనం చేసుకుని పలువురిపై కేసులు నమోదు చేశామన్నారు. అదేవిధంగా సాంఘీక సంక్షేమ వసతి గృహలు, అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి ఆయా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించే విధంగా కృషి చేశామన్నారు. లంచగొండి తనం అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

అంతకుముందు విద్యార్థులచే ప్రతిజ్ఞ చెయించారు.విజిలెన్స్ డిఎస్పీ పి.ఎంనాయుడు, సిఐలు మల్లికార్జునరావు, ఎన్.శ్రీనివాసరావు, డిఈఈ ఎన్. పార్ధసారధి, బుల్లయ్య కాలేజ్ అసిస్టెంట్ డీన్ ఆర్.వి.ఎ శ్రీకాంత్, కృష్ణ కాలేజ్ ప్రిన్సిపల్ ఎస్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


**LOANS / లోన్స్**
**HAPPY HOMES**
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
**94902 33750**


### ఆధునికత, పాశ్చాత్యం మేళవింపులకు ప్రత్యేకత

# సామ్స్ గ్రిల్డ్ మల్టీ కుజిన్ రెస్టారెంట్

### శాఖాహార, మాంసాహార ప్రియులకు మంచి అభి'రుచులు'

### రెస్టారెంట్‌ను ప్రారంభించిన సినీనటి రాశీఖన్నా



విశాఖ సిటీ : విశాఖ నగరం నడిబొడ్డున సామ్స్ గ్రిల్డ్ మల్టీ కుజిన్ రెస్టారెంట్ ప్రారంభమయ్యింది. ప్రముఖ సినీ నటి రాశీఖన్నా ముఖ్య అతిధిగా హాజరై జ్యోతిప్రజ్వలనతో ఈ రెస్టారెంట్‌ను ప్రారంభించారు. సిరిపురం కూడలిలో గవర్నర్ బంగ్లాకు దగ్గరలో దీనిని ప్రత్యేక వసతులతో తీర్చిదిద్దారు. రెస్టారెంట్‌లోని పలు శాఖలను రాశీఖన్నా స్వయంగా పరిశీలించి వినూత్నంగా తీర్చిదిద్దిన రెస్టారెంట్‌లో అమర్చిన అధునాతన చిత్రాలు యువతను ఆకర్షించే విధంగా ఉన్నాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఒక కొత్త అనుభూతిని ఈ రెస్టారెంట్ తప్పకుండా అందించగలదన్నారు. తనకు నచ్చిన రెస్టారెంట్‌లలో ఇది ముఖ్యమైనదని అన్నారు. అన్నధ సాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శామ్స్‌కు గ్రిల్డ్‌ను నిర్వహిస్తోందన్నారు. ఆధునికత, పాశ్యాత్యం మేళవించి రెస్టారెంట్‌ను తీర్చిదిద్దారు. అమెరికన్, చైనీస్, ఇండియన్, మెక్సికన్, ఇటాలియన్, లెబనీస్ ఆహార రుచులను అందించడంతో తమ రెస్టారెంట్ ప్రత్యేకత అని నిర్వాహకులు సత్య శ్రీరామ్ వల్లూరి తెలిపారు. నగరంలో ఉన్న అత్యాధునిక మల్టీకుజిన్ రెస్టారెంట్‌లో తమది ఒకటన్నారు. శాఖాహార, మాంసాహార ప్రియులకు పూర్తి స్థాయిలో విందును అందించే దిశగా తమ రెస్టారెంట్‌ను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రతీ వారం నూతన డిష్‌లను తయారు చేసి ప్రజల ముందుకు రావడం జరుగుతోందన్నారు. నగరంలో ఇతర రెస్టారెంట్‌లకంటే విభిన్నమైన రుచులను అందించడంలో తమ రెస్టారెంట్ ముందుంటుందన్నారు. వేడివేడి సూప్‌ల నుంచి డిసర్ట్స్‌తో జోడించి పూర్తి స్థాయిలో భోజనాన్ని అందిస్తూ చవులూరించడం జరుగుతుందన్నారు. భోజన ప్రియుల పూర్తి సంతృప్తి లక్ష్యంగా నిపుణులైన చెఫ్‌లు విభిన్న రుచులను అందిస్తారన్నారు. తమ వినియోగదారులను గౌరవిస్తూ రుచికరమైన ఆహారపదార్థాలను అందించడం జరుగుతుందన్నారు. వీటితోపాటు వివాహాలు, వ్యాపార సదస్సులు, వార్షికోత్సవాలు, పుట్టిన రోజు వేడుకలు తదితర ప్రత్యేక సందర్భాలకు అవసరమైన రుచికరమైన, విభిన్న రకాల వంటలు, డిషెష్‌ను అందించడానికి ఉన్నామన్నారు. విశాఖ ప్రజల నుంచి వస్తున్న ఆదరణ తమకు మరింత ఉత్సాహాన్ని, స్ఫూర్తిని అందిస్తోందన్నారు. నిరంతరం మరిన్ని వంటకాలను, రుచులను వీరికి పరిచయం చేయాలని పరితపిస్తున్నామన్నారు. ఒక ఆహ్లాదకరమైన, ఆనందదాయక అనుభవాన్ని తమ రెస్టారెంట్ కల్పిస్తుందన్నారు. తమ రెస్టారెంట్‌లో లైవ్ మ్యూజిక్ సైతం అలరిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సతీమణి శోభన స్మ్రితి, రాధామాధవి, సూర్య ప్రకాష్ రావు వల్లూరి తదితరులు పాల్గొన్నారు.






# అవినీతి

నిజాయితీని ప్రోత్సహించడంలో, అవినీతి నిర్మూలనలో ప్రజలు భాగస్వామ్యాన్ని సిబిఐసి కోరుతుంది.

**సమాచారం అందించే వారిని ప్రోత్సహిస్తుంది - అవినీతి సంబంధిత వివరాలు వీరికి రిపోర్టు చేయగలరు:-**

**కేంద్ర విజిలెన్స్ కమిషన్**
సతర్కట భవన్, జి.పి.ఓ కాంప్లెక్సు,
బ్లాకు ఎ, ఐఎన్ఎ, న్యూఢిల్లీ - 110023
ఫోన్: (011) 24651020 / ఫ్యాక్స్: (011) 24651009
ఇమెయిల్: cvc@nic.in

**విజిలెన్స్ డైరక్టరేట్ జనరల్**
పరోక్ష పన్నులు & కస్టమ్స్, 2వ అంతస్తు
హోటల్ సామ్రాట్, చాణక్యపురం, న్యూఢిల్లీ - 110021
ఫోన్: (011) 26115722 / ఫ్యాక్స్: (011) 26115724
ఇమెయిల్: dg.vig-cbec@nic.in

150 YEARS OF CELEBRATING THE MAHATMA

CENTRAL VIGILANCE COMMISSION

## విజిలెన్స్

అవగాహన వారోత్సవం - 2018

29 అక్టోబరు - 3 నవంబరు, 2018

## అవినీతి నిర్మూలన

## నవ భారత నిర్మాణానికి ప్రతిన పూనుదాం

**క్రింది చిరునామాల్లో జోనల్ అడిషనల్ విజిలెన్స్ డైరక్టర్ జనరల్‌నుకూడా సంప్రదించగలరు:-**

| | |
|---|---|
| ఉత్తర జోనల్ యూనిట్: | రూము నెం. 273-బి, 2వ అంతస్తు, సి.ఆర్.భవనము, ఐ.పి.ఎస్టేట్, న్యూఢిల్లీ - 110109<br>➢ఇమెయిల్ : adgvignorth@icegate.gov.in ఫోన్: (011) 23370006 / ఫ్యాక్స్: (011) 23370982 |
| దక్షిణ జోనల్ యూనిట్: | రూము నెం. 5వ అంతస్తు, కృష్ణా బ్లాకు, నెం.60 రాజాజి సలాం, కస్టమ్స్ హౌస్, చెన్నై-600001<br>➢ఇమెయిల్ : adgvigsouth@icegate.gov.in ఫోన్: (044) 25233063 / ఫ్యాక్స్: (044) 25220713 |
| తూర్పు జోనల్ యూనిట్: | రూము నెం. 4వ అంతస్తు, బాంబూ విల్లా, 169, ఎ.జె.సి బోసు రోడ్డు, కోల్‌కతా- 700014<br>➢ఇమెయిల్ : adgvigezu@gmail.com ఫోన్: (033) 22866917 / ఫ్యాక్స్: (033) 22866929 |
| హైదరాబాద్ జోనల్ యూనిట్: | హౌస్ నెం.1-11-25/10, ఎస్.వి.స్ త్రినాథ్ హైట్స్, బేగంపేట, మ్యాక్స్ విజన్ కంటి ఆసుపత్రి, హైదరాబాద్-500016<br>➢ఇమెయిల్ : adgvig-hzu@gov.in ఫోన్: (040) 27764192 / ఫ్యాక్స్: (040) 27764190 |
| పశ్చిమ జోనల్ యూనిట్: | 7వ అంతస్తు, అనెక్స్యూ భవనము, న్యూ కస్టమ్స్ హౌస్, బలార్డ్ ఎస్టేట్, ముంబాయి-400001<br>➢ఇమెయిల్ : vigilancedirectoratewzu@gmail.com ఫోన్: (022) 22619506 / ఫ్యాక్స్: (022) 22675377 |
| అహ్మదాబాద్ జోనల్ యూనిట్: | 4వ &5వ అంతస్తు 1 బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ భవనము, న్యూ మంగత్ మూర్తి, నారన్‌పుర, అహ్మదాబాద్ - 380063<br>➢ఇమెయిల్ : adgvigcex.ahm-gj@gov.in ఫోన్: (079) 27475551 / ఫ్యాక్స్: (079) 27475553 |
| లక్నో జోనల్ యూనిట్: | 7-ఆర్, డాలిభాగ్, బట్లర్ రోడ్డు, లక్నో - 226001<br>➢ఇమెయిల్ : dgovlko@gmail.com ఫోన్: (0522) 2204412 / ఫ్యాక్స్: (0522) 2204413 |

davp 15502/13/0064/1819

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ & కస్టమ్స్
www.cbic.gov.in


● VIJAYABHANU - Visakhapatnam ●
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com